

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 8 జనవరి 2026 పేజీలు 8


## చేనేత కార్మికులకు పరికరాల పంపిణీ చేసిన ఎంఎల్ఏ



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో బుదవారం రోజు రైతు వేదిక లో నిర్వహించిన సమావేశంలో చేనేత కార్మికులకు రాజోలి క్లస్టర్ -1 రాజోలి క్లస్టర్ -2 స్కీం ద్వారా జాకార్డ్ మోటార్ లిఫ్ట్ మిషన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సమావేశం చేనేత మరియు జౌళి శాఖ ఏ డి గోవిందయ్య అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా అలంపూర్ ఎంఎల్ఏ విజయుడు హాజరై మాట్లాడారు చేనేత కార్మికుల తరుపున నేను ప్రభుత్వం తో కార్మికుల సమస్యలపై పోరాడుతూ చేనేత కార్మికుల కు అండగా ఉంటానని అన్నారు. రాజోలి గ్రామసర్పంచ్ గంగిరెడ్డి మాట్లాడుతూ 800మంది కర్మీకులలో 400మందికి మాత్రమే లబ్ధి చేకురినది మరి మిగితా వారికీ కూడా ప్రయోజనం చేకూరేలా అధికారులు మరియు ఎంఎల్ఏ చొరవ తీసుకుని చేనేత కార్మికుల తరపున కోర్కున్నారు ఉపసర్పంచ్ సంధ్యా శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం చేనేత కార్మికుల కు పరికరాలు పంపిణీ చేయడం చాలాఆనందంగా ఉంది అని అన్నారు ఈ సమావేశంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ సి గంగిరెడ్డి ఉపసర్పంచ్ సంధ్యా శ్రీరామ్ రెడ్డి మరియు వార్డు సభ్యులు చేనేత కార్మికుల సంఘం అధ్యక్షుడు దోత్రే శ్రీనివాసులు అధికారులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దు.. అవకాశం వదలొద్దు

**- పేటలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ**



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** జిల్లా విద్యార్థులు చదువు, క్రీడలను సమాన ప్రాధాన్యత ఇచ్చి ఆకాశమే హద్దుగా ముందుకు సాగి జిల్లా ప్రతిష్ట పెంచాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్ 2025- 26 క్రీడా పోటీల సంద ర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం ఉదయం సీఎం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భం గా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, చదువుకు కూడాచాలా ప్రాధా న్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను వెలికితీ సి వారిని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడ మే లక్ష్యంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవ కాశాన్ని క్రీడాకారులు సద్విని యోగం చేసుకుని క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కాగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ మినీ స్టేడియం నుంచి సత్య నారాయణ చౌరస్తా,పాత బస్టాండ్ సెంటర్ చౌక్ మీదుగా దామ రగిద్ద కు చేరుకుంది. ఈ కార్య క్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, మార్కెట్ కమిటి డైరెక్టర్ శరణప్ప, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పీడీ.గొడుగు నర్సిములు, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, అనంత సేన, బాల్ రాజ్,ఆర్ రమణ, రత్నయ్య, అక్తర్ పాషా, మైనార్టీ గురు కుల కళాశాల, బీసీ బాలికల జూనియర్ కళాశాల, స్థానిక క్రిట్ అకాడమీ క్రిటర్లు, సీని యర్ క్రీడాకారులు, క్రీడాభిమా నులు పాల్గొన్నారు.

# అధ్యక్ష..! ఇది నీకు తగునా..!

- తనుకున్న రైస్ మిల్లులో రూ.1.92 కోట్ల ధాన్యం మయం
- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీల్లో బయటపడిన ధాన్యం కుంభకోణం
- మరిన్ని రైస్ మిల్లులపై దాడులు చేస్తే వెలుగు చూడనున్న అక్రమాలు
- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలతో జాగ్రత్త పడుతున్న మిల్లర్లు





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** జిల్లాలో రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడి పనితీరు కంచె చేను మేసిన చందంగా ఉంది. తను నడుపుతున్న మూడురైస్ మిల్లులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీల్లో అవినీతి అక్రమాలు వెలుగుచూశాయి. ఏకంగా రూ. 1.92కోట్ల కుంభకోణం బయటపడింది. పేదలకు పంపిణి చేయాల్సిన సన్నబియ్యాన్ని పక్కదారి పట్టించారు. మూడు రోజుల క్రితం వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం సోలిపూర్ లోని సింధుజ ఇండస్ట్రీస్, సింధుజ ఆగ్రో ఇండస్ట్రీస్, చెన్నూరు లోని నవ్య రైస్ మిల్లులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ధాన్యం మాయమైనట్లు వెల్లడైంది. ప్రభుత్వానికి బియ్యం పట్టించి ఇవ్వాల్సిన మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడే ఆ ధాన్యాన్నే పక్కదారి పట్టించారు. ఎప్పటికప్పుడు మిల్లులను తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయిస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. దీంతో సదరు మిల్లర్ నాయకుడు ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు అధికారుల తనిఖీల్లో వెల్లడైశీది .రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లలో సదరు మిల్లర్ నాయకుడు బాకీ ఉన్న నిమ్మకు నిరేత్తనట్లుగా వ్యవహరిస్తూ వచ్చారు. ధాన్యం మిల్లుల్లో లెక్కలు లేకుండా పోయాయని అధికారుల తనిఖీల్లో తెలిసింది. జిల్లాలోని చాల మిల్లుల్లో చూసిన ఇదే పరిస్థితి నెలకొంది. విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తున్నారని తెలుసుకున్న కొంత మంది మిల్లర్లు మిల్లులకు తాళాలు వేసి పరారీలో ఉన్నట్లు తెలిసింది. అసోసియేషన్ అధ్యక్షుడే పక్కదారి పట్టించిన ధాన్యశీ : తోటి మిలర్లకు ఆదర్శంగా నిలవాల్సిన మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడే ధాన్యాన్ని పక్కదారి పట్టించాడు. సదరు మిల్లర్ నాయకుడి అక్రమాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు కొందరు ఫిర్యాదు చేశారు. దీంతో గత మూడు రోజుల నుంచి అధికారులు చేపట్టిన తనిఖిలో ధాన్యం మాయమైనట్లు తెలిసింది. ప్రభు త్వాలు మారినా అతని పంతం నెగ్గించుకుంటున్నాడు. తమ అక్రమ దందాను సాగిస్తూ రూ.కోట్లకు పడగలెత్తుతున్నాడు. పలుకుబడే ఆధారంగా ప్రభుత్వ సొమ్ముతో యథేచ్ఛగా వ్యాపారం విస్తరించు కుంటూ అధికారులనే శాసిస్తున్నా డు. గత ప్రభుత్వానికి భిన్నంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మిల్లర్ల ను కట్టడి చేసేందుకు చట్టాలను సవరించినా సదరు మిల్లర్ మాత్రం పాత పంథనే కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం రూ.కోట్లు చెల్లించి రైతుల వద్ద కొనుగోలు చేసి సీఎంఆర్ కోసం మిల్లర్లకు అప్పగించిన ధాన్యాన్ని ప్రైవేటుగా మార్కెట్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. అధికారుల కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ దందాకు పుల్ స్టాప్ పడేనా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

మిగతా 2లో




## అధ్యక్ష..! ఇది నీకు తగునా.!

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానంగా ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ లోని సింధుజ ఇండస్ట్రీస్, సింధుజ ఆగ్రో ఇండస్ట్రీస్, చెన్నూరు లోని నవ్య రైస్ మిల్లుల నిర్వాహకుడు ఈ దందాకు కేంద్ర బిందువులుగా నిలుస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మిల్లర్లకు సీఎంఆర్ కోసం పంపించిన ధాన్యం మిల్లర్ల వద్దా ఉందా? మిల్లర్లు ప్రభుత్వంచెప్పిన సమయానికి సీఎంఆర్ పెడతారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**రూ. 1.92కోట్ల ధాన్యం మాయం :** జిల్లాలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడే ప్రభుత్వం కేటాయించిన ధాన్యం భారీగా ఇతర ప్రాంతాలకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తుంది.వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ లోని సింధుజ ఇండస్ట్రీస్, సింధుజ ఆగ్రో ఇండస్ట్రీస్, చెన్నూరు లోని నవ్య రైస్ మిల్లులకు కేటాయించిన రూ. 1.92కోట్ల ధాన్యం మాయమైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు.సింధుజ ఇండస్ట్రీస్ కు 1,83,772బస్తాల ధాన్యం బస్తాలు, సింధుజ ఆగ్రో ఇండస్ట్రీస్ కు 1.60లక్షల బస్తాలు, చెన్నూరు లోని నవ్య రైస్ మిల్లులకు యాక్షన్ ప్యాడ్ కి సంబంధించి 1326.28మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా.. నవ్య రైస్ మిల్లుకు సంబంధించి 60 బస్తాలు, సింధుజ ఆగ్రో కు 2100, సింధుజ ఇండస్ట్రీస్ కు సంబంధించి 20,174 బస్తాల ధాన్యం తేడాలున్నట్లు తనిఖీల్లో అధికారులు తెలిపారు. వీటి విలువ రూ.1.92కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించినట్టు తెలుస్తుంది. దీనిపై అదనపు కలెక్టర్.ఖీమ్యా నాయక్ దృష్టికి తీసుళ్లి మిల్లు యజమానిపై తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది.

**మిల్లర్ల అక్రమాలకు లోపం ఎక్కడా ? :** ప్రభుత్వం ప్రజాధనంతో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లర్లకు అప్పగిస్తే తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సిన మిల్లర్లు ఎందుకు అప్పగించడం లేదనేది బహిరంగ రహస్యమే. అయినప్పటికీ సంవత్సరాలుగా ఇదే తంతు సాగుతుంది.దీంతో లోపం ఎక్కడ అనేది సర్వత్రా వ్యక్తం అవుతున్న సందేహం? గత ప్రభుత్వం తప్పిదాలను కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మొదట్లోనే గుర్తించింది. అయినప్పటికీ మిల్లర్ల అక్రమాల్లో అధికారుల భాగస్వామ్యంతో అక్రమాల కట్టడి ప్రశ్నార్థకంగా మారింది.అధికారులే మిల్లర్ల అమ్యమ్యాలకు తలొగ్గి ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.దీంతో మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్టవేయడం అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## చెత్త వేస్తే రూ 1000 జరిమానా తప్పదు : ఎంపీడీవో లక్ష్మ నరసింహ



**చిన్నచింతకుంట సూర్య న్యూస్:** మండల పరిధి లోని బుధవారము బండ రపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లాల్ కోట చౌరస్తా లో పారిశుధ్యం పనుల ను ఎంపీడీవో లక్ష్మ నరసింహ పరిశీలించడం జరిగింది.చెత్త ను బయట గాని బహిరంగ ప్రదేశాలలో వేయరాదని షాప్యజమానులకు సూచించనైనది. తదుపరి ఆదేశాలు బేఖాతరు చేసినట్లయితే వారికి రూ 1000 జరిమానా విధిస్తామని చెప్పడం జరిగింది మండలంలోని ఆయా గ్రామాలలో పరిశుభ్రతకు గ్రామ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు శ్రీకారం చుట్టాలని ఆయన తెలిపారు అందరి భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

## శ్రీరంగాపూర్ ఎంపీడీవో ఆఫీసులో నూతన సర్పంచ్‌ల సమావేశం



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లతో బుధవారం ప్రత్యేక పరిచయ కార్యక్రమం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ రాజు, ఎస్సై హిమబిందు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ, మండల అభివృద్ధి, శాంతిభద్రతలపై మండలంలోని నూతన సర్పంచ్‌లకు దిశానిర్దేశం చేశారు. అనంతరం సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ముంత మద్దిలేటి (శ్రీరంగాపూర్), రాముడు (జానంపేట), వెంకటయ్య యాదవ్ (శేర్‌పల్లి), మహదేవ్ (నాగరాల), సుజాత రాజశేఖర్ (నాగసానిపల్లి), విజయ్ రెడ్డి (కంబాళాపూర్), భారతి ఎల్లయ్య గౌడ్ (వెంకటాపూర్), శిరీష మధు (తాటిపాముల), మండల పరిషత్ సిబ్బంది, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి : సర్పంచ్ విజయశ్రీ యుగంధర్ రెడ్డి



**ఐజ సూర్య న్యూస్ :** పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచికరమైన, పోషక విలువలతో కూడిన భోజనాన్ని వండి పెట్టాలని యాపదిన్నె గ్రామ సర్పంచ్ వై. విజయశ్రీ యుగంధర్ రెడ్డి సూచించారు.బుధవారం ఐజ మండలం యాపదిన్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, వంట ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనానికి కిటికీలు లేకపోవడం, మరుగుదొడ్ల సౌకర్యం సరిగా లేకపోవడం వంటి ఇబ్బందులను ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుళ్లారు. దీనిపై స్పందించిన ఆమె విద్యాశాఖ మరియు పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సమయంలో కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేదని, గోడలకు పెయింటింగ్ వేయించి ఇంగ్లీష్ అక్షరాలు రాయించాలని, ఆయా పోస్టు ఖాళీగా ఉందని అంగన్‌వాడీ టీచర్ సర్పంచ్‌కు వివరించారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చూస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు.

## విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో అవసరం

### - సర్పంచ్ జంబుల శ్రీవాణి ఆనంద్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో అవసరమని అంబటిపల్లి సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంబడిపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థికి పూర్వ ప్రాథమిక విద్య ఎంతో అవసరమని, కమిటీ సభ్యులు కూడా క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాన్ని పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మెనూ ప్రమాణాలను పాటిస్తూచిన్నారులకు భోజనం అందించాలని,అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలన్నారు .అంతకుముందు చిన్నారులకు అన్నప్రసాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ శ్రీ వాణి హనుమంత్ రెడ్డి ని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ శివకుమార్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు వెంకటమ్మ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఇందిరా, సూపర్వైజర్ సునీత, వార్డు సభ్యులు పర్వతాలు, అంగన్వాడి టీచర్లు శాంతమ్మ, అంజలి, ఆశా కార్యకర్తలు అలివేల, బాలీశ్వర, సువర్ణ ఆయాలు మంజుల, సూరమ్మ, గ్రామ యువకులు శివ, రవి, రాముడు పాల్గొన్నారు.

## వినూత్నంగా రూపొందించిన తపస్ కాలమానిని

### - తపస్ జిల్లా మాజీ అధ్యక్షులు : కృష్ణ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి : కృష్ణా రెడ్డి



**దామరగిద్ద సూర్యన్యూస్:** తపస్ నూతనంగా ఆవిష్కరించిన 2026 క్యాలెండర్లో వినూత్న అంశాలను పొందుపరచడం జరిగింది.ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశం, విద్యార్థుల నో బ్యాగ్ డే తేదీలను, బడిబాట ప్రచారం, ప్రభుత్వ బడుల గొప్పతనం గురించి ప్రత్యేకంగా పొందుపరుస్తూ విద్యా ప్రగతికి వారధిగా రూపొందించడం జరిగిందని మండల విద్యాధికారి కృష్ణా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడడమే తపస్ లక్ష్యమని అన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు క్యాలెండర్లు అందిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్యదర్శులు అంబరీష్, కరుణాకర్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, కనకప్ప, సక్సేనా, జ్యోతి, శ్రీనాథ్, మల్లికార్జున్, రాణి, శ్రావణి, బాలమురళి, మౌనిక, చంద్రకాంత్,గోపాల్, అరుణ, నవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పార్థివ దేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామానికి చెందిన కావలి నరసింహ కురువ శివకుమార్ మధ్యప్రదేశ్ ఉజ్జయిని వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు బుధవారం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పర్దిపూర్ గ్రామానికి చేరుకొని మృతుల భౌతిక దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ శివకుమార్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ నరసింహారెడ్డి కాంగ్రెస్ నాయకులు తెలుగు వెంకటేష్ రామేశ్వర్ రెడ్డి ఎరుకలి శ్రీనివాస్ రమేష్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## తిప్పాయపల్లిలో విషాదం "పొలం వద్దకు వెళ్లిన రైతు హఠాత్తు మృతి"



**పెబ్బేరు** మండలం పరిధిలోని తిప్పాయపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగేందర్ గౌడ్ (45), తండ్రి బుచ్చన్న గౌడు, తన సొంత పొలానికి వెళ్లిన కొద్దిసేపటికే హఠాత్తుగా మృతి చెందారు. సమాచారం ప్రకారం, నాగేందర్ గౌడ్ సుమారు రెండు గంటల సమయంలో కాడెద్దులను కట్టుకొని పొలం వద్దకు వెళ్లారు. అక్కడ ఎద్దులను కట్టివేసిన అనంతరం, ఏ సమయంలో ఏమి జరిగిందో తెలియకముందే ఆయన అకస్మాత్తుగా కుప్పకూలి ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. సాయంత్రం వేళ కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.మరణానికి గల ఖచ్చితకారణాలపై దర్యాప్తుకొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ అకస్మాత్తుమరణంతో తిప్పాయపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులుతీరని దుఃఖంలో మునిగిపోయారు. ఈ ఘటనపై కేసునమోదు చేసి, అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు పోలీస్ బృందం వెల్లడించింది.

## మహిళా అనుమానస్పద మృతి

**సూర్య మేజర్ న్యూస్/ చిన్నంబావి :** అనుమానాస్పదంగా ఓం మహిళా మృతి చెందిన ఘటన మండలంలోని కొప్పునూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది. సీఐ కృష్ణ చెప్పిన వివరాల ప్రకారం చిన్నంబావి మండలంలోని బెక్కం గ్రామానికి చెందిన గుంటి రాధా(40) ఈనెల 1వ తేదీన బీచుపల్లి కి వెళ్తున్నాను అని చెప్పి ఎంతకీ తిరిగి రాకపోవడంతో కూతురు మేఘన నాలుగవ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మండలంలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన మౌలాలి పై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసింది దీంతో మహిళపై మిస్సింగ్ కేసు నమోదు చేశామని బుధవారంకొప్పునూరు గ్రామ శివారులో అనుమానాస్పందంగా మహిళ మృతి చెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందింది రాదేనని గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచరణ జరుగుతామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామంలో బుధవారం చిరుత బాలస్వామి చనిపోయిన విషయన్ని తెలుసుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ విజయ భర్త కృష్ణ శాసన సభ్యులు వంశీ కృష్ణ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందజేసి తన ఉదారత చాటుకున్నారు. మృతుడి ఇంటికి వెళ్లి చిరుత బాలస్వామి పార్ధివదేహానికి పుష్పగుచ్ఛముంచి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మనోత్సర్యాన్ని కల్పించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని కృష్ణ భరోసా ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్, ఉపసర్పంచ్ వెంకటయ్య వార్డ్ మెంబెర్స్ బళ్లారి భోజయ, కాట్రాజు రాజు మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కాశీ నాథం, చందర్, బతికే చంద్రయ్య మాధగౌని రాజు, మొగిలి మహేష్, పుట్టమల్లయ్య, కొరపాలా వెంకటేష్, రాస్కా నిరంజన్ స్వామి, శివ,కొరపాలా లింగమయ్య, సలేశ్వరం,అంబటిపల్లి రమేష్ ఈశ్వరయ్య, పుట్ట హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ చేసిన మని రింగ్ అధికారులు, ఇన్చార్జి ఎంఈఓ బషీద్ అహ్మద్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని గౌ రెడ్డిపల్లి, కామారెడ్డి పల్లి సిపిఎస్, జిపిఎస్ పాఠశాలలను బుధవారం ఎంఈఓ బషీర్ అహ్మద్, జిల్లా మానిటరింగ్ అధికారులు రఘు రామారావు, విజయలక్ష్మి తనిఖీ చేశారు, ఆయా పాఠశాలలో రికార్డులు పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు, ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలను మండల టీంలు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు వివిధ సూచనలు చేశారు, తనిఖీలు ఉపాధ్యాయులు సహకరించాలని వారు కోరారు.

## పోల్కంపల్లి గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో సర్పంచ్ అంకు నారమ్మ ఆధ్వర్యంలో బుధ వారం వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకుసురేందర్ ఉప సర్పంచ్ మీసాల అరుణపరశురాములు వార్డ్ మెంబర్ తాడేం రేణుక రవి సయ్యద్ నిజాముద్దీన్ నరేందర్ గౌడ్ అంకు రాములు జూపల్లి జంగయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది ఎలక్ట్రిషన్ నరేందర్ సాల్వాది లింగామయ్య బక్కయ్య మహేష్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి



**వెల్దండ సూర్య న్యూస్ :** గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని. ఉప సర్పంచ్ శ్రీను అన్నారు బుధ వారం మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డు లో పర్యటించారు ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న పిచ్చి మొక్కలను. ముళ్ళ చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో. కార్యదర్శి. గిరి. కాంగ్రెస్ నాయకులు. వెంకటయ్య గౌడ్. ముదిగొండ. రమేష్. పురుషోత్తమాచారి. క్రిస్టల్. గోసుల కొండలు. మట్ట నాగేశ్వర్ గౌడ్. పుల్లయ్య. భరత్ గౌడ్. ఖలీల్. నాగార్జున గౌడ్. రామకృష్ణ. తరుణ్. తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవా దులను అభినందించిన జిల్లా జడ్జి



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు గా నియమించబడిన ముగ్గురు న్యాయవాదులను బుధవారం నారాయణపేట జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు అభినందించారు.తమ నియా మక పత్రాలను కేంద్రప్రభుత్వ న్యాయవాది అదనపు న్యాయవాదులు బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులుకు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్, అదనపు న్యాయవాదులు నందు నామాజీ,కురుమన్న గౌడ్ కలిసి కేంద్ర ప్రభుత్వం తరపున తమకు వచ్చిన నియామక పత్రాలు జీవోను కాపీలను అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ అభినందిస్తూ మీ విద్యుక్త ధర్మాన్ని ,నియ మాలకు అనుగుణంగా పని చేయాల్సిందిగాసూచించా రు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు చెన్నారెడ్డి, మల్లి కార్జున్,ఎస్ నారాయణ, మాజీ ఏజీపీ సతీష్ గౌడ్, భరత్ కుమార్ ,రాజురెడ్డి, రాములు,రామ్మోహన్, నర్సింలు,వినోద్ ,దినేష్, లక్ష్మపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్.. నో ఎంట్రీ టు కలెక్టరేట్

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్,సూర్య ప్రతినిధి:** ఇకపై ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయం లోనికి ప్రవేశం లేదు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి నిర్ణయం మేరకు కలెక్టరేట్‌లోకి హెల్మెట్ లేకుండా లోనికి ప్రవేశించే ద్విచక్ర వాహనదారులను గత రెండు రోజులుగా అనుమతించడం లేదు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద రవాణా శాఖ సిబ్బంది తో కలిసి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటింపు,రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేని కారణంగా తలకు ప్రమాదం సంభవించి అనేక మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని,హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్‌కు ద్విచక్ర వాహనంపై వచ్చే అధికారులు, ఉద్యోగులు, ప్రజలు తప్పక హెల్మెట్ ధరించి రావాలని ,అదే విధంగా నాలుగు చక్రాల వాహన దారులు సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. కలెక్టర్ కార్యాలయం లో పని చేసే ఉద్యోగులు,సిబ్బంది అందరికీ ఆదర్శంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా రవాణా అధికారి రఘు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సువర్ణ రాజ్,మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు,ఆర్.టి. ఏ సభ్యులు సలీం, రవాణా శాఖ,కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక భరోసా కోసమే చేప పిల్లలను పంపిణీ

### - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు



**లింగాల, మేజర్ న్యూస్:** అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మత్స్యకారులకు భరోసా కల్పిస్తూ జీవనోపాధి కల్పించి వారి సంక్షమానికి ప్రభుత్వం చేయూత అందిస్తున్నదని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం లింగాల మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘాలకు చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద ప్రజల, వృత్తి పనివారల పక్షన ఉంటుందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమన్నారు.గతంలో కాంగ్రెస్ హయాంలోనే మత్స్యకారుల కోసం అనేక సహకార సంఘాలను బలోపేతం చేసినట్టు గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా చెరువులు, కుంటలు మత్స్య సంపదతో కళకళలాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దళారీల మీద ఆధారపడకుండా, నేరుగా మత్స్యకారులకే లాభం చేకూరేలా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.చెరువులో వదిలిన ఈ ప్రతి చేప పిల్ల,మీ కుటుంబాలకు ఆర్థిక భరోసాగా మారాలని దీని ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ఎటువంటి భారం లేకుండా ప్రశాంతంగా వంద శాతం ఉచితంగా అర్హులైన ప్రతి మత్స్యకారునికి ఈ సౌకర్యం అందేలా ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, కొత్తకుంటపల్లి సర్పంచ్ జ్ఞానేశ్వర్ రెడ్డి, శాయిన్ పేట గ్రామ సర్పంచ్ మంజుల సుభాష్ రెడ్డి, మగ్ధంపూర్ గ్రామ డిప్యూటీ సర్పంచ్ కేతావత్ రవి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలపట్ల నిర్లక్ష్యం తగదు



**పాలమూరు సూర్య న్యూస్:** ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగద ని వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ టీజీ – ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు ఆనంద్ బాబు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం హైదరాబాదులోని టీజీ– ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ గత పిఎన్సి సమావేశాల్లో అంగీకరించిన అంశాలను నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు కానందున ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కాన్ఫిడెన్షియల్ సీనియార్టీ అంశాలపై కోర్టు కేసుల్లో కావాలని జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీజి లపై వివక్షపూరిత చర్యలు అన్యాయమైన సస్పెన్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులపై వేధింపులు తక్షణమే ఆపాలని , అసోసియేషన్కు ఉన్న ట్రాన్స్ఫర్ ప్రొటెక్షన్ ఫుల్ టైం పర్మిషన్కు వ్యతిరేకంగా వ్యవహరించడం సరైంది కాదని, 2004 ముందు నియామకులైన ఉద్యోగులకు జిపిఎఫ్ గుర్తింప చేయాలని పెండింగ్లో ఉన్న మెడికల్ అత్యవసర బదిలీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే పోరాటాన్ని ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ ప్రధాన కార్యదర్శి గూడెం బీచ్ పల్లి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు సోమ్లు నాయక్,ఎం రవీందర్,సి హెచ్ కృష్ణ, నరసింహ,ఆర్ కృష్ణమూర్తి, దొంతుల, శ్రీనివాస్,కట్టా శ్రీకాంత్,మహేష్,రఘునాథ్, సురేష్ ,గంగాధర్, మధుసూదన్, స్వామిదాస్ కనకయ్య,వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి : పద్మాన్నపల్లి సర్పంచ్ రవి



**లింగాల సూర్య న్యూస్:** స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలు ఆర్థిక స్వలాంబన సాధించి స్వశక్తితో ఎదగాలని పద్మాన్న పల్లి సర్పంచ్ రవి అన్నారు. బుధవారం పద్మాన్న పల్లి గ్రామాపంచాయతి కార్యాలయంలో ఏపీఎం విజయ లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి,కోశాధికారి లతో పాటు సిసి చందులాల్, గ్రామ మహిళా సంఘాల సభ్యులు, వివోఎ అలివేల, పూజిత లు సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ దేవి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ మహిళలను చైతన్యపరిచి వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మహిళా సంఘాలు పనిచేయాలని అన్నారు. పొదుపు సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పూరో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పొదుపు చేసుకొని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్లన్నారు. ఏపిఎం విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సంఘాలు తరచుగా సమావేశమై సంఘాల నిర్మాణం, వాటి పరిస్థితులు,ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించు కోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక సాధికారికత సాధించేందుకు గ్రామ సంఘాల పాటుపడాలన్నారు.స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడడంతో పాటు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం విజయ,సిసి చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లిలో ఇంద్రమ్మ చీరల పంపిణీ

### - బండపల్లి సర్పంచి సురేందర్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బండపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు, సర్పంచి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు, ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం మంజూరు చేయడం విశేషం అన్నారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడికోపుల అలివేలు, వార్డు సభ్యులు, మహిళా పొదుపు సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన ప్రమాదకరంగా బావి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన బావి ప్రమాదకరంగా మారింది, వాహనాలు ఎద్దుల బండ్లు తదితరాల రాక పోకలకు బావి ప్రమాదకరంగా మారడం తో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, అధికారులు స్పందించి వెంటనే ఇక్కడ రోడ్డు పై అడ్డ గోడ (సైడ్ వాల్) నిర్మాణం చేపట్టాలని, లేదా పడావ బావిని పూడ్చాలని వాహనదారులు కోరుతున్నాను, రోజు రోజుకు వాహనాలు సంఖ్య పెరిగి పోతుశీడడం తో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెపుతున్నారు.

## గడ్డంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు ఏర్పాటు

### - గడ్డంపల్లి సర్పంచి వెన్నెల శేఖర్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి బుధవారం ఆర్టిసి బస్సును ఏర్పాటు చేశారు, గత కొన్నేళ్లుగా రద్దయిన బస్సును తిరిగి ప్రారంభం చేశారు, సర్పంచి వెన్నెల గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య తదితరుల దృష్టికి తీసుళ్లి చర్చించారు, స్పందించిన అధికారులు బస్సును ఏర్పాటు చేశారు, గ్రామంలో బస్సు అలంకరించి సర్పంచి వెన్నెల గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు, బస్సు వనపట్ల గేటు నుంచి గడ్డంపల్లి మీదుగా గట్టు రాయపాకుల పెద్దూరు ఆలేరు బొప్పల్లి నుంచి లింగాల వరకు నడుస్తుంది, రెండు ట్రిప్పులు నడిపిస్తారు, హర్షం వ్యక్తమైంది, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం సర్పంచ్ వెన్నెల శేఖర్ గ్రామస్తులు డీ ఏం యాదయ్య, టి ఐ బాల్ రెడ్డి ని సన్మానం చేశారు.

## మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

### మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నిరంతర కృషి

### మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల అభ్యున్నతి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిగారు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు మత్స్యకారుల అభ్యున్నతి ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా గారు అన్నారు. బుధవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణ శివారులోని శ్రీ పరమేశ్వర స్వామి చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాలతో 1,84 000 చేప పిల్లలను చెరువులోకి వదిలారు. మత్స్యకారులకు అన్ని విధాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని చేప పిల్లల ఉత్పత్తితో బాగా ఆర్థికంగా రాణించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తులసిరాజు యాదవ్ , మండల అధ్యక్షులు పరమేష్ , పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు , మాజీ సర్పంచ్ గంగాధర్ గౌడ్ , గండం శ్రీనివాస్ యాదవ్ , జుబేర్ , వెంకటన్న ముదిరాజ్ గడ్డమీది అశోక్ పోషన్న నాగరాజు పిట్టల శ్రీను దామోదర్ ముదిరాజ్ , బుచ్చన్న , తదితరులు పాల్గొన్నారు. అలాగే మత్స్యశాఖ అధ్యక్షులు అశ్విన్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలపై బీసీ జెఏసి ఉగ్ర హెచ్చరిక

- కొత్తకోటలో 4 ఎకరాల భూమి మాయమయ్యిందా?
- ఫైల్ నెంబర్ లేకుండానే పేరు మార్పిడి ఎలా జరిగింది?
- కబ్జాకోరులను, అవినీతి అధికారులను వదలం
- నిజాలు నిగ్గు తేల్చేందుకు లోకాయుక్తను ఆశ్రయిస్తాం
- బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్







**సూర్య న్యూస్, కొత్తకోట :** కొత్తకోట పట్టణంలో భూ కబ్జాల వ్యవహారం కలకలం రేపుతోంది. రాజకీయ పలుకుబడి, ఆర్థిక బలాన్ని అడ్డం పెట్టుకుని ఇతరుల భూములు, ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేస్తుంటే బీసీ పొలిటికల్ జెఏసి చూస్తూ ఊరుకోదని రాష్ట్ర చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. బుధవారం కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లును కలిసి, మున్సిపల్ పరిధిలో అక్రమాలకు గురైన భూములపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరపాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కుమ్మరికుంట వద్ద వెలుగులోకి వచ్చిన సంచలన నిజాలు అనంతరం విలేకరులతో మాట్లాడిన డా. యుగంధర్ గౌడ్, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరికుంట ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్లినప్పుడు పలు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయని వెల్లడించారు. సర్వే నంబర్లు 295, 296, 297, 302లలో ఉన్న సుమారు నాలుగు ఎకరాల విలువైన భూమి 2009ఉ10 సంవత్సరాల వరకు హాజీ భద్రుద్దీన్ అనే వ్యక్తి పేరుపై నమోదు అయి ఉందని తెలిపారు. అయితే 2010ఉ11 సంవత్సరంలో ఈ భూమి అకస్మాత్తుగా ఇతరుల పేరుపైకి మారిపోయిందని పేర్కొన్నారు. ఫైల్ నెంబర్ లేదా ఆధారాలు లేవు. ఈ భూమి పేరు మార్పిడికి సంబంధించి రెవెన్యూ అధికారులు రాతపూర్వక సమాచారం ఇచ్చారని, కానీ ఫైల్ నెంబర్ లేకుండా, ఎలాంటి చట్టబద్ధమైన ఆధారాలు లేకుండా మార్పిడి ఎలా జరిగిందో చెప్పలేకపోయారని ఆయన మండిపడ్డారు. ఈ భూమి హాజీ భద్రుద్దీన్‌కు చెందినదేనని స్థానికంగా అందరికీ తెలిసిన బహిరంగ నిజమని గుర్తు చేశారు. ప్రభుత్వ భూములు కూడా కబ్జాకేనా? ఇక ఈ భూమి పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూములు, ఇతర పట్టా భూములు కూడా అక్రమ కబ్జాలకు గురయ్యాయనే అనుమానాలు బలంగా ఉన్నాయని డా. యుగంధర్ గౌడ్ తెలిపారు. సరైన రికార్డులు లేకుండా, ఏ విధంగా ఇతరుల పేర్లపై భూములు మార్పిడి అయ్యాయో నిగ్గు తేల్చుతామని స్పష్టం చేశారు. రాజకీయ పలుకుబడా? లంచాల మాయా? ఈ వ్యవహారంలో రాజకీయ పలుకుబడి ఉపయోగించారా? లేదా అధికారులకు లంచాలు ఇచ్చి అక్రమ మార్పిడులు చేపట్టారా? అనే అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే, వనపర్తి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి. ఈ అక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని, భూ కబ్జాలకు పాల్పడిన అక్రమార్కులపై, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు లోకాయుక్తను కూడా ఆశ్రయిస్తామని డా. యుగంధర్ గౌడ్ స్పష్టమైన హెచ్చరిక చేశారు. హక్కుదారులకు బీసీ జెఏసి అండ భూములు కోల్పోయిన హక్కుదారులకు బీసీ పొలిటికల్ జెఏసి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని, చివరి వరకు పోరాటం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, నాయకులు సయ్యద్ గూడూషా, వివి గౌడ్, మహేందర్ నాయుడు, బత్తుల జితేందర్, దేవర శివ, ధర్మేంద్ర సాగర్, రాఘవేందర్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి : మండల విద్యాధికారి నిజముద్దీన్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** బాలికలు విద్య,క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలనీ కృష్ణ మండలం విద్యాధికారి నిజామొద్దిన్ అన్నారు.బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాల్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం లో భాగంగా జిల్లా మహిళా శిశుసాధికారత సంస్థ ఆధ్వ ర్యంలో విద్యార్థినిలకు అవగాహన కల్పించడంతో పాటు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బాలికల చదువు చాలా అత్యవసరమని అన్నా రు వారు చదువుకోవడం వల్ల కుటుంబాలు బాగుపడతా యని వారు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. విద్యార్థినిలు క్రమశిక్షణతో చదువుకొని ఎదగాలని కోరారు. గ్రామ సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలు గ్రామాల్లో జరగకుండా విద్యాభి వృద్ధికి తన వంతు సహకారము అందజేస్తాను అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన గ్రామ పాలకమం డలి సర్పంచ్ బాలరాజు,ఉపసర్పంచ్ రంగమ్మ వార్డు మెంబర్ చెన్నయ్య గౌడ్‌లను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడె బల్లూరు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గణేష్ గారు పి ఆర్ టియు టి ఎస్ నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి , కృష్ణా మండల అధ్యక్షులు దండు శేఖర్ ఏపీపీసీ చైర్మన్ లింగమ్మ, బేటి బచావో బేటి పడావో కోఆర్డినేటర్ నరసింహులు గారు జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహులు, ఉపాధ్యాయ బృందం కురుమ య్య, శ్రీనివాసు, మాధవి, రమేషు, తిమ్మప్ప,హేమా మీనాకుమారి పాల్గొన్నారు.

## ఆటిజం నివారణకు నూతన పరిశోధనలు

### - రేస్ ప్లస్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. చంద్రశేఖర్ తొడుపునూరి

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** గత నాలుగు నుంచి ఐదు దశాబ్దాల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఆటిజం కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం పుట్టే ప్రతి 50 మంది పిల్లలలో ఒకరు ఆటిజంతో బాధపడుతున్నారు. రానున్న రెండు దశాబ్దాల్లో పుట్టే ప్రతి 10 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం వచ్చే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, రేస్ ప్లస్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. చంద్రశేఖర్ తొడుపునూరి మాట్లాడుతూ, పర్యావరణ విషతుల్యతను తగ్గించి, గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరిస్తే ఆటిజాన్ని సమర్థవం తంగా నియంత్రించవచ్చని తెలిపారు. అమెరికా ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ సంస్థ (ఇూూా) 2005లో నిర్వహించిన లి"బాడీ బర్డెన్ స్టడీ"లితో పాటు, 2025లో విడుదలైన రెండు దశాబ్దాల పరిశోధనల ఆధారంగా రూపొందించిన "మేక్ అమెరికా హెల్త్ అగైన్ (వీూనూూ)" గెజిట్ నివేదికలను ఆయన ప్రస్తావించారు. ఈ పరిశోధనల ప్రకారం వ్యవసాయంలో వాడే రసాయనాలు, పరిశ్రమల వల్ల నీటిలో కలిగే కాలుష్యం, నాన్-స్టిక్ వంట పాత్రల నుంచి విడుదలయ్యే హానికర పదార్థాలు, ఆహార పరిరక్షణలో ఉపయోగించే రసాయనాలు, శరీరంలో క్రమంగా చేరి (బయో అక్యుమిలేషన్) గర్భస్థ శిశువుల నాడీ వ్యవస్థ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని డా. చంద్రశేఖర్ తొడుపునూరి స్పష్టం చేశారు. ఇలాంటి రసాయనాలు శిశువుల గట్ మైక్రోబయోమ్ అభివృద్ధిని భంగం పరచడమే కాకుండా, మెదడు అభివృద్ధి, రోగనిరోధక వ్యవస్థ, నాడీ ఆరోగ్యానికి కీలకమైన గట్ఉబ్రెయిన్ యాక్సిస్‌పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ప్రారంభ దశలోనే ఈ రసాయనాల ప్రభావాన్ని తగ్గించి, మైక్రోబయోమ్ ఆరోగ్యాన్ని మెరుగుపరిస్తే భవిష్యత్ తరాలలో ఆటిజం ప్రబల్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వ సంస్థలు మరియు నియంత్రణ సంస్థలు పర్యావరణ కాలుష్య నియంత్రణపై దృష్టి సారించడంతో పాటు, ఆహారం మరియు త్రాగునీటి భద్రతను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల్లో సాధారణంగా మలబద్ధకం, ఉబ్బరం, ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. గట్‌లోని బ్యాక్టీరియా మెదడుకు సంకేతాలు పంపడం ద్వారా నిద్ర, అభ్యాసం, ప్రవర్తనపై ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారని చెప్పారు. ఈ సమస్యలకు పరిష్కారంగా ఫికల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఖీమీ) చికిత్సను అభివృద్ధి చేసిన ఏకైక సంస్థగా రేస్ ప్లస్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిలిచిందన్నారు. భారతదేశంలోనే తొలి స్టూల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసిన ఘనత కూడా ఈ సంస్థకే దక్కిందని తెలిపారు. ఖీమీ చికిత్స ద్వారా ఆటిజం లక్షణాల్లో 30% నుంచి 40% వరకు మెరుగుదల కనిపిస్తుందని తెలిపారు. నిర్దిష్ట మెదడు ప్రాంతాలకు సిగ్నలింగ్ అణువులను లక్ష్యంగా చేసుకుని అందించే పరిశోధనలు కొనసాగుతున్నాయని, ఇవి విజయవంతమైతే 70% నుంచి 80% వరకు రికవరీ సాధ్యమవుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఈ పరిశోధనలకు సుమారు ఒక దశాబ్దం కాలం పట్టే అవకాశం ఉందన్నారు. ఆటిజానికి సంబంధించిన కారణాలు, చికిత్సా విధానాలు, నివారణ మార్గాలు సామాన్య ప్రజలకు పూర్తిగా అందుబాటులో లేవని, గర్భధారణకు ముందే ఆటిజాన్ని అరికట్టవచ్చన్న అవగాహన దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రతి గ్రామానికి చేరాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ స్థాయిలో చర్యలు అవసరమని తెలిపారు. ఈ నేపథ్యంలో రేస్ ప్లస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పి. లాలూ ప్రసాద్ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బడవత్ సంతోష్ ఐఏఎస్‌కు ఆటిజం నివారణపై ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమోరండం అందజేశారు.

## 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో 2026 పాఠశాల నూతన క్యాలెండర్ ను ప్రారంభించడం జరిగిందని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రాజా రఘుపతి రెడ్డి, ఉప సర్పంచ్ శివ ప్రకాష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణయ్య, గ్రామ వార్డ్ మెంబర్లు హాజరై ఆవిష్కరించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జనవరిలో 2026 శ్వేతా విద్యా మందిర్ పేరుమీద క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుహార, శ్వేతా విద్యా మందిర్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## చెంచులకు దుప్పట్లు పంపిణీ చేసిన మేర్ల వంశి, రవికుమార్



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని నల్లమల ప్రాంతంలోని ఫరహాబాద్, వెంకటేశ్వర్ల బావి, చెంచు కాలనీ వృద్ధులకు, మహిళలకు బెంగుళూరుకు చెందిన లోకేష్ గౌడ (కార్ రేసర్) జ్ఞాపకర్థం బుధవారం అతని స్నేహితులు మేర్ల వంశీ, రవికుమార్ దుప్పట్లను పంపిణీ చేశారు. చలితో ఇబ్బంది పడుతున్న చెంచు కుటుంబాలకు ఈ దుప్పట్లను తన స్నేహితులు అంతటి శివప్రసాద్, మెహ్రాజ్, జైపాల్, నరేష్, తాహెర్ ల ద్వారా పంపిణీ చేయించారు. దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల చెంచులు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు నిర్వహించాలి

### - మండల విద్యాధికారి పి మురళీకృష్ణ



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండలవిద్యావనరుల కేంద్రం చిన్నచింతకుంట నందు ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి మురళి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో ఎఫ్ ఎల్ ఎన్ సామర్థ్యాలకు అనుగుణంగా అన్ని సామర్థ్యాలను పెంపొందించి ఎఫ్ ఎల్ ఎస్ మూడో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షలకు సంసిద్ధులను చేయాలని వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదును పెంచడానికి ఇప్పటినుంచి ప్రణాళిక తయారు చేసుకొవాలని, విద్యార్థులకు ప్రతి రోజు క్రీడలు నిర్వహించాలని మరియు విద్యార్థులలో అన్ని అంశాలలో మౌలిక సామర్థ్యాలు పెంపొందించేటట్లు చేయాలని సూచించడం జరిగినది. మరియు టిపియూఎస్(తపస్) పిఆర్‌టియుటిఎస్, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న రోడ్డు భద్రతపై విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఆదేశం, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ ఆదేశాను సారం ఈ నెల 9న విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు నారాయ ణపేట డి ఎం.లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 సందర్భం గా నారాయణపేట డిపోపరిధిలో ఉన్నపాఠశాలల్లో చదివే విద్యార్థులకు రోడ్డు భద్రత కుసంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకొా ని విద్యార్థులకు చిత్ర లేఖన,వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మీ పాఠశాలల్లో పోటీలు నిర్వ హించి మొదటి, రెండవ స్థానాలు సాధించిన వారిని ఆయా పాఠశాలల వారు ఆర్టీసీ నారాయ ణపేట డిపో కార్యాలయానికి అదే రోజు పంపాలని కోరారు. అన్ని స్కూళ్ల నుంచి వచ్చిన వాటి నుండి బెస్ట్ సెలెక్ట్ చేసి ప్రమా దరహిత వారోత్సవాల ముగింపు రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి
- దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదు : ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి
- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** దివ్యాంగులు బాగా చదువుకొని సకలాంగులతో సమానంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి సూచించారు. అందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. బుధవారం జిల్లా సంక్షమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జిల్లాలోని 730 మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ప్రణాళిక సంఘం అధ్యక్షుడు, స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, ఆలింకో డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, గ్రిడ్ కార్యనిర్వహక సంచాలకులు యం్మ.. రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు తాము తప్పు చేయడం వల్ల అంగ వైకల్యం రాదని, శిశువు గర్భంలో ఉన్నప్పుడు జన్యుపరమైన సమస్యల వల్ల లేదా పోలియో వ్యాధి వల్ల వస్తుందన్నారు. తమ మిత్రులలో ఒకరు దివ్యాంగుడు అయితే ఇతర స్నేహితుల కంటే దివ్యాంగుడైన స్నేహితుడిని ఎక్కువగా ప్రేమ ఆప్యాయతలు చూపాలని సవ్యాంగులను సూచించారు. కళ్ళు లేని వారికి స్పర్శ ద్వారా చదువుకునే అవకాశం కల్పించిన లూయిస్ బ్రెయిలీ, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహిత జైపాల్ రెడ్డి, దివ్యాంగులైన ఐ.ఎ.ఎస్, క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన దివ్యాంగులను స్పూర్తిగా తీసుకొని దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించాలని ఉద్బోధించారు. రాష్ట్రస్థాయి ప్రజావాణికి దరఖాస్తులు తీసుకొని వచ్చే దివ్యాంగుల సమస్యలకు మొదటి ప్రాధాన్య ఇచ్చి పరిష్కరిస్తున్నామని తెలియజేశారు. దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.

***దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదు – ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి***

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షమ భవనానికి 1000 గజాల స్థలం కేటాయించడం జరిగిందని, అట్టి స్థలంలో భవన నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు. దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని, సమాజంలోని అన్ని రంగాల్లో సకలాంగులతో సమానంగా పోటీ పడుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంత ఆలస్యం అయినప్పటికి దివ్యాంగులకు ఇస్తామని ఏదైతే మేనిఫెస్టోలో పొందుపరిచామో వాటిని ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా తరపున జిల్లాలోని దివ్యాంగులకు 70.73 లక్షల విలువ గల ఉపకరణాలు 728 మంది దివ్యాంగులకు ఇస్తున్నందుకు యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేషన్లు సి.ఎస్.ఆర్,ఎ.డి.బి నిధులు వనపర్తి జిల్లాకు అత్యధికంగా కేటాయించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

***దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి– కలెక్టర్ ఆదర్శ్ సురభి***

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జిల్లాలోని 730 మంది దివ్యాంగులకు రూ. 70.73 లక్షల విలువగల ఉపకరణాలు ఉచితంగా అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ అనుకున్న లక్ష్య సాధనకు కాదని, దివ్యాంగులు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు సాధించాలని సూచించారు. వీటిలో బ్యాటరీ ట్రై సైకిల్ 97, వినికిడి యంత్రాలు 44, చంక కర్రలు 178 అడ్జస్టబుల్ వాకింగ్ స్టిక్ 108, ట్రై సైకిల్ 149, టిఎల్ఎం కిట్ 30 వంటి ఉపకరణాలు 728 మందికి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు జనవరి 21న ప్రత్యేకంగా దివ్యాంగులకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, దీనిని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులు అధైర్య పడవద్దని లక్ష్య సాధనలో సకలాంగులతో ఎందులోను తక్కువ కాదని వివరించారు. ఐ.ఎ.ఎస్ గా ఎదిగి సేవలు చేస్తున్నారన్నారు. దివ్యాంగుల క్రికెట్ జట్టు భారత దేశానికి కప్ గెలిచి పెట్టిందని గుర్తు చేశారు. ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల నుండి దివ్యాంగులకు ఉపకరణాలు అందించడం జరుగుతుందన్నారు. దేశశీలో దివ్యాంగులు ఎక్కడ ఉన్న అలింకో సంస్థ గ్రామస్థాయిలో చేరుకొని వారికి అవసరమైన ఉపకరణాలు అందిస్తుందన్నారు. గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా కార్యనిర్వహక సంచాలకులు యం.కే. రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు ఉపకరణాలు అందించే అవకాశం కల్పించినందుకు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు గ్రిడ్ 24 గంటలు అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. జనవరి 4న లూయిస్ బ్రెయిలీ 217వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్యాంగురాలైన గాయత్రి చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. మైనారిటీ సంక్షమ శాఖ ఆధ్వర్యంలో 20 మంది మైనార్టీలకు ఒక్కొక్కరికి రూ. 30 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.డబ్ల్యు.ఓ సుధారాణి, జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి అఫ్జలుఫిన్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# చారకొండ మండల రెవెన్యూ కార్యాలయ తరలింపు నిర్ణయంపై పునః పరిశీలన చేయాలి

**చారకొండ, సూర్య న్యూస్:** చారకొండ మండల రెవెన్యూ కార్యాలయ తరలింపు నిర్ణయంపై పునః పరిశీలన చేయాలని మండల కేంద్రానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల మరియు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి, మరియు చారకొండ మండల ఎమ్మార్వో ఉమాకి వినతి పత్రం అందజేశారు. వివిధ పార్టీ, సంఘం నాయకులు మాట్లాడుతూ చారకొండ మండల రెవెన్యూ కార్యాలయాన్ని ప్రజలకు అసౌకర్యంగా ఉండే దూర ప్రాంతానికి తరలించాలనే అధికారుల నిర్ణయం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, రెవెన్యూ కార్యాలయం తరలింపుతో రైతులు, వృద్ధులు, మహిళలు మరియు పేద ప్రజలు అనవసరమైన ప్రయాణ భారం, ఆర్థిక నష్టం ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కార్యాలయం మండల కేంద్రానికి అనుకూలంగా ఉండి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సులభంగా చేరుకునే విధంగా ఉంది అని పేర్కొనడం జరిగింది. కానీ అధికారులు కొంత మంది వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం మండల ప్రజల అభిప్రాయాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా, సమగ్ర అధ్యయనం లేకుండా తీసుకున్న ఈ నిర్ణయం సరైనది కాదని వారు అధికారులతో అన్నారు. సంబంధిత అధికారులు కార్యాలయ తరలింపు నిర్ణయాన్ని వెంటనే నిలిపివేసి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చారకొండ మండల రెవెన్యూ కార్యాలయ తరలింపు అంశాన్ని పునః పరిశీలించాలని , ప్రజల సౌలభ్యం, పరిపాలనా సమర్థతే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ గజ్జె యాదయ్య గౌడ్, టిడిపి మండల అధ్యక్షుడు సందూరి శ్రీనివాస్ గౌడ్, పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి కన్వీనర్ చింతపల్లి అశోక్ గౌడ్, చీమర్ల నరేందర్ రెడ్డి, జూలూరు అర్జునయ్య గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సవారి శ్రీను గౌడ్, యువజన విద్యార్థి సంఘం యువ నాయకుడు గుండె శివ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు కేశమోని మధు గౌడ్, కుంభం వెంకటయ్య గౌడ్, కుంభం కొండలయ్య గౌడ్, చింతపల్లి శ్రీరాములు గౌడ్,వివిధ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు అందుబాటులో మాన్వి హాస్పిటల్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలకు మండల కేంద్రమైన కోయిల్ కొండా వివేకానంద చౌరస్తాలో మాన్వి హాస్పిటల్ ను నిర్వాహకులు నరేష్ రెడ్డి, వేదాంత రెడ్డి లు ఏర్పాటు చేశారని సర్పంచ్ సుజాత ఆనంద్ ,మాజీ సర్పంచ్ కృష్ణయ్య తెలియజేశారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన మాన్వి ప్రైవేట్ హాస్పటల్ ను మండల నాయకులు తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాన్వి హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలకు అన్ని రకాల వ్యాధులకు చికిత్స లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్, బూరుగుపల్లి సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, సూరారం మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, మల్లాపూర్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, గౌస్, జగన్ గౌడ్,బాలు గౌడ్ , శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగను అదుపులో తీసుకున్న పోలీసులు.

### రెండు నెలలుగా తప్పించుకొని తిరుగుతున్న నాగిరెడ్డి.

### ఊపిరి పీల్చుకున్న కల్వకుర్తి పోలీసులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో గత సంవత్సరం నవంబర్ 13న విచారణ సమయంలో పోలీసుల కళ్లుకప్పి పరారైన అంతర్రాష్ట్ర దొంగ తెలుగు నాగిరెడ్డి, అలియాస్ మల్లెపూల నాగిరెడ్డిని ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చోరీలకు పాల్పడుతూ వివిధ రాష్ట్రాల్లో తిరిగే తెలుగు నాగిరెడ్డిని విచారణ నిమిత్తం కల్వకుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్న సమయంలో మలవిసర్జనకు వెళ్తున్నా అని చెప్పి మరుగుదొడ్డి నుండి గోడ దూకి పరారయ్యాడు. ఆ ఘటన అప్పట్లో తీవ్ర విమర్శలకు దారితీసింది.దాదాపు రెండు నెలలుగా పోలీసులను ముప్పు తిప్పలు పెట్టిన దొంగను మల్కాజ్ గిరి సిసిఎస్ సీఐ జిలేందర్ రెడ్డి నేతృత్వంలోని ప్రత్యేక బృందం మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ప్రాంతంలో తన ప్రియురాలితో కలిసి ఉంటున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. అనంతరం నాగిరెడ్డిని కల్వకుర్తి పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న దొంగను పట్టుకోవడంతో కల్వకుర్తి పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అతనిపై కల్వకుర్తిలో ఆరు కేసులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో నిందితుడు పరారీ కి పోలీసుల నిర్లక్ష్యమే కారణమంటూ ఉన్నతాధికారులు సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కృష్ణ సూర్య న్యూస్ :** ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా తపస్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ , టేబుల్ క్యాలెండర్ ను బుధవారం మండలంలోని కున్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ సంఘం జిల్లాఅబ్రశ్రీ ప్రధాన కార్యదర్శి రవీందర్ , మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందన్నారు. అదేవిధంగా బిజెపి జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం, పాఠశాల విద్యార్థుల మౌలిక సదుపాయాల సాధనకై నిరంతరం తపస్ సంఘం కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ సంఘం జిల్లా, మండల నాయకులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సైని సన్మానించిన పాడిగడ్డ తాండ నాయకులు



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్ ను బుధవారం పోలీస్ స్టేషన్లో పాడిగడ్డ తాండ నాయకులు శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో హర్య నాయక్ రాందాస్ నాయక్ పుల్యా లాలు ఫుల్ సింగ్ పుల్యా పాండు తదితరులున్నారు.

## ప్రైమరీ స్కూల్‌లను అంగన్వాడి సెంటర్లో నిర్వహించొద్దని ధర్నా



**అచ్చంపేట సూర్య న్యూస్ :** ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడి సెంటర్లో నిర్వహించొద్దని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు బుధవారం అచ్చంపేట పట్టణంలోని మండల విద్యా కార్యాలయం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశ నాయక్ లు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని అంగన్వాడీ సెంటర్లో ప్రైమరీ స్కూల్లో నిర్వహించడం వల్ల ఒకే రూములో విద్యాబోధన చేయడానికి అనేక ఆటంకాలు ఏర్పడుతున్న బలవంతంగా స్కూల్ లను నిర్వహిస్తున్నారని, అంగన్వాడీలు ఎంత చెప్పినా వినటం లేదని సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల విద్యా కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటి కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాసమ్మ పార్వతమ్మ మాట్లాడుతూ. నూతన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తూ అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలో భాగంగా అంగన్వాడీ సెంటర్లో పీఎం శ్రీ ప్రీప్రైమరీ స్కూల్‌లను వాలెంటరులను పెట్టి విద్యాశాఖ నడిపించడాన్ని వారు తీవ్రంగావ్యతిరేకించారు. ఒకవేళ ప్రీ ప్రైమరీ స్కూల్లో నిర్వహిస్తే అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్లకు వెల్ఫేర్లకు బాధ్యతలు అప్పగించాలని ఐసిడిఎస్ పరిధిలోని నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే అంగన్వాడి కేంద్రాలు ప్రైవేట్ బిల్డింగ్ లో 50 ఏళ్లుగా నడుస్తున్న వాటికి బిల్డింగ్ నిర్మాణం చేసే పరిస్థితి పాలకులకు లేదని ఉన్న ఒకే రూములో అంగన్వాడి పిల్లలు గర్భవతులు తల్లి పిల్లలకు పౌష్టికాహారం ఇచ్చే విషయంలో అనేక ఆటంకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకే రూములో ప్రైమరీ స్కూళ్లు నిర్వహిస్తే ఒకేసారి విద్యాబోధన ఎలా కొనసాగుతుందని, వారు ప్రశ్నించారు. అట్లాంటి సెంటర్లలో పెట్టిన ప్రైమరీ స్కూళ్లను వెంటనే ఎత్తివేయాలని విద్యాశాఖ మండల అధికారి కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సెంటర్లలో నిర్వహిస్తున్న ప్రైమరీ స్కూలును ఎత్తివేయకపోతే అంగన్వాడీ టీచర్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బి. రాములు, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు అలివేల, భారతమ్మ ,చంద్రకళ, సునీత, చిట్టి, కవిత గాయత్రి లక్ష్మ బుసిరా, మై ముద, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాను అమలు చేయాలి.

- **టిఆర్పి పార్టీ డిమాండ్ తో వినతి పత్రం అందజేత.**
- **వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్.**



**మదనాపురం సూర్య:** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లానును తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ కోరారు.ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో టిఆర్పి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ సూచనల మేరకు తహసీల్దార్ జై మోహన్ కు బుధవారంనాడు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజికం,ఆర్థిక,విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు,చట్టపరమైన రక్షణ అత్యంత అవసరమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు చూపడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని,ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 50 శాతం పైగా నిధులు కేటాయించా లన్నారు. అలాగే బీసీల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు "బీసీ సబ్ ప్లానుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. విద్యా రంగంలో ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు.నిరుద్యోగ బీసీ యువతకు,సంప్రదాయ కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనలో బీసీలకు సంబంధించిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని కోరారు.కేవలం నినాదాలతో కాకుండా,నిధులతో కూడిన చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జనరల్ సెక్రటరీ యూ.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు సం పూర్ణ అవగాహన కల్పించాలి. - జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా నియమాలు పాటించేలా ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు అన్నారు. తెలం గాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు వారి చాంబర్స్ లో బుధవారం రోడ్ సురక్ష అభియాన్-2026 గురించి కరపత్రం విడుదల చేశారు. ఈ రోడ్డు భద్రతా వారోత్స వాలు ఈ నెల జనవరి 5 నుంచి 9 వరకు నిర్వహిస్తు న్న కార్యక్రమములో భాగంగా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివా సులు,సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. సాయి మనోజ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి. అవినాష్, ట్రాఫిక్ ఎస్.ఐ. కృష్ణ చైతన్య హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లా డుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రజలకు వారోత్సవాలలో అవగాహన కల్పించాలని అన్నారు. రహదారి భద్రత కార్యాచరణ పాటిస్తూ, రోడ్డు భద్రత ప్రాణాలను కాపాడు తుంది, అప్రమత్తతో మెలిగి ప్రమాదాలను నివారించాలని అన్నారు. అధిక వేగం తో వాహనాలను నడిపి ప్రాణాల ను కోల్పోవద్దని, ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలు నడిపే టప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని , సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనా లను నడపరాదని సూచించా రు. వాహనా లు నడిపే ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లిన తమ కోసం తమ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని గమనించాలని వీటిని గమనించి రోడ్డు పై వాహ నాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# మున్సిపాలిటీలో విజయమే లక్ష్యం

## విభేదాలను పక్కనపెట్టి గెలుపు కోసం కృషి చేయాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** రానున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో ఆత్మకూరు పట్టణంలోని 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం డి రహమతుల్లా గారు అన్నారు. బుధవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మునిసిపాలిటీ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వాహుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఒక్కొక్క వార్డుకు ఐదు నుంచి పదిమంది పోటీ చేసేందుకు ఆశావాహులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. ఆత్మకూరు పట్టణంలో కనివిని ఎరగని రీతిలో ఎవ్వరు కూడా ఊహించని విధంగా శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నగారి కృషి ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. జూరాల గ్రామం వద్ద నిర్మాణ పనులు ఇదివరకే ప్రారంభమయ్యాయి అని ,తాత్కాలిక రోడ్డుపై రాకపోకలు కొనసాగుతున్నాయని బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే ఆత్మకూరుకు మహర్దశ వస్తుందని అన్నారు. అలాగే ఆత్మకూర్ ను రెవెన్యూ డివిజన్ గా చేసేందుకు మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నగారు కంకణ బద్ధంగా ముందుకు వెళుతున్నారని త్వరలోనే రెవెన్యూ డివిజన్ కళ సహకారం కాబోతుందని అన్నారు. మునిసిపాలిటీ లోని 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా ముందుకు వెళ్లాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకువెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ పరమేష్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తులసి రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన వనపర్తి రూరల్ నూతన ఎస్సై. హృషికేష్




**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి రూరల్ నూతన ఎస్సై పి.హృషికేష్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ.సునిత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం ఉండరాదని,శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తతతో, చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు.కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన హృషికేష్ బదిలీపై వనపర్తి రూరల్ కు వచ్చారు.రూరల్ ఎస్సైగా పనిచేసిన జలేందర్ రెడ్డి పెద్దమందడి బదిలీపై వెళ్లారు.

## ఎస్ఐ ని సన్మానించిన నాయకులు



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ ను మండల నాయకులు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి చాకలి పల్లి మాజీ సర్పంచి నరహరి గోవర్ధన్ జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి లక్ష్మణ్ ప్రేమ్ కుమార్ గోపాల్పేట యువజన సంఘం మండల అధ్యక్షులు శివకుమార్ బిసి మండల సంక్షమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు నాగరాజు యువజన సంఘం కార్యదర్శి రాములు పర్వతాలు యాదవ్ రాజ వర్ధన్ గౌడ్ కుమ్మరి శేఖర్ తిరుపతి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సంఘనమెని బంగారు బాబు



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలం చాకలి పల్లి గ్రామానికి చెందిన సంఘనమెని బంగారు బాబును తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 44వ మహాసభలలో ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఏబీవీపీ నాయకులు కార్యకర్తలు హర్షం వర్షం వ్యక్తం చేశారు తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు అప్పగించిన విద్యార్థి పరిషత్ పెద్దలకు బంగారు బాబు ధన్యవాదాలు తెలిపారు.

# చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు : కోస్గి ఎస్సై బాలరాజు



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి మండల కేంద్రంలో చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు కోస్గి ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో కోస్గి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుధవారం నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) అమ్మే షాపులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా కోస్గి ఎస్ ఐ బాలరాజు మాట్లాడుతూ చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు, వాహనదారులకు, పక్షులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని తెలిపారు. చైనా మాంజా విక్రయాలు, నిల్వలు, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ,నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన దుకాణాల యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా చైనా మాంజ విక్రయిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఆయన తెలిపారు.

## వినూత్నంగా రూపొందించిన తపస్ కాలమానిని నవ వసంతానికి నాంది విద్యాప్రగతికి వారధి



**ధన్వాడ సూర్యన్యూస్:** తపస్‌నూతనంగా ఆవిష్కరించిన 2026 క్యాలెండర్లో వినూత్న అంశాలను పొందుపరచడం జరిగింది, ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశం, విద్యార్థుల నో బ్యాగ్ డే తేదీలను, బడిబాట ప్రచారం, ప్రభుత్వ బడుల గొప్పతనం గురించి ప్రత్యేకంగా పొందుపరుస్తూ విద్యా ప్రగతికి వారధిగా రూపొందించడం జరిగిందని ధన్వాడ మండల విద్యాధికారి గాయత్రి మండలంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా తెలిపారు. ముఖ్యఅతిథిగా తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అనుపటి మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడడమే తపస్ లక్ష్యమని అన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు క్యాలెండర్లు అందిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ బాబు , ప్రధాన కార్యదర్శి రవి వర్మ, గౌరవ అధ్యక్షులు శేఖర్ గౌడ్ జిల్లా నాయకులు తిరుపతయ్య, రమేష్, చిన్నరాయుడు, మరియు శైలజ, స్వప్న, ప్రవీణ, తులసమ్మ, లీలాబాయి, నరసింహ చారి, నరేష్ కుమార్, అశోక్ కుమార్ భానుప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

## -పారా లీగల్ వాలంటీర్ కృష్ణవేణి



**దామరగిద్ద సూర్య న్యూస్ :** ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా నియమాలు పాటించేలా ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని మండల పారా లీగల్ వాలంటీర్ కృష్ణవేణి అన్నారు బుధవారం క్యాతన్ పల్లి గ్రామంలో రోడ్డు భద్రతా వారోత్స వాలు భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని,రహదారి భద్రత కార్యాచరణ పాటిస్తూ, రోడ్డు భద్రత ప్రాణాలను కాపాడు తుంది, అప్రమత్తతో మెలిగి ప్రమాదాలను నివారించాలని అన్నారు. అధిక వేగం తో వాహనాలను నడిపి ప్రాణాల ను కోల్పోవద్దని, ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలు నడిపే టప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని , సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనా లను నడపరాదని సూచించా రు. వాహనా లు నడిపే ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లిన తమ కోసం తమ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని గమనించాలని వీటిని గమనించి రోడ్డు పై వాహ నాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అదే విధంగా యువత డ్రగ్స్ పై అప్రమత్తంగా ఉండి చెడుకు బానిస కాకూడదన్నారు.

# బిజెపి అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరిన 9 వ వార్డు యువత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని 9 వ వార్డులో యువకులు పెద్ద ఎత్తున బిజెపి లో చేరారు.ప్రధాని నరేంద్రమోదీ,ఎంపి డి కే అరుణ చేసిన్న అభివృద్ధి కి ఆకర్షితులై బుధవారం జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ సమక్షంలో బిజెపిలో చేరారు.పార్టీలో చేరిన వారిలో భారత్,మహేందర్,రాజు, వెంకటేష్,సింగారం అంజి, తిరుమలేష్,ఉల్ల మహేష్, మన్నే నవీన్, కర్రోల వెంకటేష్,భీంశప్ప తదితర యువకులు అన్నారు.వీటికి సత్య యాదవ్,వినోద్,కృష్ణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు ఏ ఆశయంతో బిజెపిలో చేరారో ఆ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకునిరావాలి.

## మార్కెట్ కమిటి చైర్మెన్ సదాశివ రెడ్డి



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన 2రోజుల పిఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటి చైర్మెన్ సదాశివరెడ్డిన మాట్లాడుతూ జిల్లాలో 19 పాఠశాలలు పిఎం శ్రీ పథకానికి ఎంపికై నాయి. ఈ పథకం ద్వారా పాఠశాలలకు ప్రత్యేక నిధులు విడుదలైతాయని, దానిలో భాగంగానే పోటీలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లాలో నుంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకుని రావలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటర్ శ్రీనివాస్ రెడ్డి గారు 19 పాఠశాలలకు చెందిన మంది 600 మంది పాల్గొన్నారనీ ఈ పోటీలలో పాల్గొన్నారని, ఇక్కడ పంపించడం జరుగుతుందని తెలిపారు. 600 గెలుపొందిన టీం లను రాష్ట్ర స్థాయి రెండు రోజుల ఈ కార్యక్రమంలో మొదటి రోజు ఖో-ఖో మరియు వాలీబాల్ క్లలు నిర్వహించామని తెలిపారు. రెండో రోజు కబడ్డీ మరియు అథ్లెటిక్, ఫుట్ బాల్ ను నిర్వహిస్తామని తెలిపాయి. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు విద్య సాగర నాగర్జున రెడ్డి శ్రీనివాసులు మరియు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు నర్సాములు, సాయినాథ్. రత్నయ్య, రమణ, బాల్ రాజు, వెంకటేష్, స్వార్గారెడ్డి, వెంకటేష్, రామిరెడ్లారెడ్డి, శ్రీధర్ గౌడ్ మౌలాలి, వేణుగోపాల్, అక్బర్ పాష, చంద్రశేఖర్, ఆనంతసేన, పారిజాత, సౌ, బసంతరిక్ష అంజవేయలు, చక్రవర్తి మొదలైన వారు పాల్గన్నారు.

# మద్దూర్ న్యూ లగాన్ టీం ఘనవిజయం



**మద్దూరు సూర్య న్యూస్ :** గూళ్ళ నరసింహ యువసేన ఆధ్వర్యంలో మద్దూరు ప్రీమియంటీ లీగ్ 4 ఛాంపియన్ గా మద్దూరు న్యూ లగాన్ టీం ఘన విజయం సాధించింది. నారాయణపేట్ జిల్లాలోని 11టీం లలో ఫైనల్ మ్యాచ్ లో తిర్లపురం నారి బొర్రా,మద్దూరు న్యూ లగాన్ టీం మధ్య హోరాహోరీగా సాగింది. మద్దూరు న్యూ లగాన్ టీం మొదట బ్యాటింగ్ చేసి 12ఓవర్ లలో 70పరుగులు చేయగా తీర్ల పురం నారి బొర్రా టీం 61 పరుగులకు ఆల్ ఔట్ అయ్యారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ప్రైమ్యాన్ ఆఫ్ ద సిరీస్ చందు కు ఇచ్చారు. విన్నర్ టీం కు షీల్డ్ తోపాటు70వేల రూపాయలు, రన్నర్ టీం కు షీల్డ్ తోపాటు 35వెల రూపాయలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోనాపూర్ సర్పంచ్ శ్రీదేవి రవికుమార్, గోవిందు, మల్లికార్జున, మహేందర్ రెడ్డి, యాసిన్, చందు, రఘు గ్రామ పెద్దలు,క్రీడా కారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
8 జనవరి 2026

## ఈ నెల 17 న ప్రారంభం కానున్న మక్తల్ కోర్టు భవనం... కోర్టు భవనంను పరిశీలించిన నారాయణపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి...





**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఈనెల 17న హైకోర్టు న్యాయమూర్తుల చేత ప్రారంభం కానున్న మక్తల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని బుధవారం నారాయణపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాస్ తమ సిబ్బందితో పరిశీలించినారు. ఈ సందర్భంగా తమ సిబ్బందికి తదుపరి ఏర్పాట్ల గురించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులతో పాటు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ సహాయ న్యాయవాది నందు నామాజీ,సీనియర్ న్యాయవాదులు ఎస్ నారాయణ, మల్లికార్జున్, ఆడియమ్ శ్రీనివాస్, కే రాజశేఖర్,కొర్ల ఆనంద్, భరత్ కుమార్, దత్తాత్రేయ సూర్య ప్రకాష్ రంకుల ఆనంద్ మహేష్ యాదవ్ మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ సూర్య న్యూస్ :** డిసెంబర్ 29 నుండి జనవరి 1 వరకు వరంగల్ జిల్లా అన్నారం షరీఫ్ గ్రామంలో జరిగిన 44వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళలల షూటింగ్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా జట్టు తరఫున, ఊట్కూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల మక్తల్ విద్యార్థినులు వైశాలి, కళ్యాణి పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో జట్టు మూడో స్థానం పొందుటకు కృషిచేసి, జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు వైశాలి ఎంపికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోచ్ ,బి.గోపాలం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన వైశాల్యని, కళ్యాణిని ఈ నెల 7న బుధవారం పాఠశాలలో ప్రిన్సిపల్ ఏ.మంజుల, బి.గోపాలం, పిడి లావణ్య ఘనంగా సన్మానించి, అభినందించారు.జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన వైశాలి ఈనెల 12 నుండి 17 వరకు మహారాష్ట్ర సోలాపూర్ లో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొంటుందని బి.గోపాలం తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ఏ. మంజుల మాట్లాడుతూ బి. గోపాలం మా విద్యార్థి నులకు షూటింగ్ బాల్ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చినందులకు రాష్ట్రస్థాయి క్రీడలలో రాణిస్తూ, ఇప్పటివరకు జాతీయ స్థాయి క్రీడలలో కళ్యాణి, దీపిక, హేమలత ఆడారని, ప్రస్తుతము వైశాలి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడానికి కృషిచేసిన విశ్రాంత పిఈటి బి.గోపాలమును, అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన వైశాలి, పాఠశాల పిడి లావణ్యను ప్రిన్సిపల్ ఏ . మంజుల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధికి తరలి వెళ్లిన స్వాములు.



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం లోని శబరి పీఠం సన్నిధానం నుండి అయ్యప్ప స్వాములు శబరి కొండ వాసుడు శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేపట్టిన స్వాములు బుధవారం గురు స్వాములు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య అప్పి స్వామి, అశోక్ గౌడ్, ఆధ్వర్యంలో పవిత్ర అయ్యప్ప స్వామి దివ్య దర్శనానికి తరలి వెళ్లారు. శబరి పీఠం సన్నిధానంలో అయ్యప్ప స్వాములు ఇరుముడలను కట్టుకొని శబరిలో వెలిసిన అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు తరలి వెళ్లారు.పట్టణంలో గురు స్వాముల ఆధ్వర్యంలో 41 రోజుల పాటు కఠోర దీక్షలు చేపట్టిన స్వాములకు ఇరుముడులు కట్టారు. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి శబరి యాత్రకు తరలి వెళ్ళగా కుటుంబ సభ్యులు భక్తులు గ్రామ చివర వరకు వెళ్లి అయ్యప్ప దర్శనం దివ్యంగా జరగాలని ఆకాంక్షిస్తూ అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో స్వాములు జంగిటి వెంకటేష్ బాబు స్వామి జుట్టు శంకర్ బొంబాయి బాలాజీ కన్నయ్య లతోపాటు స్వాములు తరలి వెళ్లారు.

## ఫుడ్ పాయిజన్ సంఘటనపై తప్పుడు నివేదిక ఇస్తే సహించేది లేదు

**- ఫుడ్ పాయిజన్, వేధింపులపై సమగ్ర విచారణ జరపాలి**

**- ఇన్చార్జి ప్రిన్సిపాల్,కేర్ టేకర్ పై చర్యలు తీసుకోవాలి**

**- డి.రాము.ఏఐఎస్ఎఫ్ నిర్మాణ జిల్లా ఇన్చార్జి**




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** నంచర్ల సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్, విద్యార్థినిలపై వేధింపుల సంఘటనపై తప్పుడు నివేదిక అందించే కుట్రలు చేస్తే సహించేది లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ ఇన్చార్జి డి.రాము హెచ్చరించారు. గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అరుణ, కేర్ టేకర్ నిర్లక్ష్యం కారణంగా గత రెండు రోజులు క్రితం అపరిశుభ్రత కలుషిత ఆహారం తిని విద్యార్థినిలు 20 మందికి పైగా తీవ్రమైన వాంతులు,విరోచనాలు అస్వస్థత సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని, ఇన్చార్జి ప్రిన్సిపాల్ అరుణను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆందోళన సన్నహాక సమావేశం బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డి.రాము మాట్లాడుతూ నంచర్ల సాంఘిక సంక్షమ గురుకులంలో ప్రిన్సిపాల్ రమ, వైస్ ప్రిన్సిపాల్ అరుణలు విధుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని దీని పర్యవసంగానే ఫుడ్ పాయిజన్ సంఘటన అని విమర్శించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న వైస్ ప్రిన్సిపల్ అరుణ విద్యార్థినిల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు.సరుకుల సరఫరా ఏజెన్సీ నిర్వాహకుల కాసులకు కక్కుర్తి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కుళ్ళిన చైన్ తిని విద్యార్థినిలు వాంతులు విరోచనాలు అస్వస్థతకు గురైతే గుట్టు చప్పుడు కాకుండా వ్యవహరించారని దీని పసిగట్టిన మీడియా ద్వారా విషయం బయటికి పొక్కిందని అన్నారు. ఇట్టి సంఘటనపై విద్యార్థులను పరామర్శించడానికి వెళ్లిన ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందాన్ని స్కూల్ లోపటికి అనుమతించకుండా ఇబ్బందులు పెట్టారని కనీసం విద్యార్థీనిలతో కూడా కలవకుండా నియంత్రించారని అన్నారు. స్కూల్లో విద్యార్థీనిలపై తప్పుడు అవమానకర ఆరోపణలు నిందలు మోపుతూ మానసికంగా తీవ్రంగా వేధిస్తున్నారని అన్నారు. విద్యార్థినిలు తిరగబడితే పరీక్షల్లో అంతు చూస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ విద్యార్థినిలను క్షభకు బలి చేస్తున్నారని మండిపడ్డారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం విచారణ్ల్కిన డిసిఒ సైతం సంఘటనను పక్కదారి పట్టే విధంగా, స్కూల్ ప్రిన్సిపాల్ కి వైస్ ప్రిన్సిపాల్ కు కేర్ టేకర్ కి అనుకూలంగా తప్పుడు నివేదికను అందజేసేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. ఇదే జరుగుతే పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సంఘటనపై తల్లిదండ్రులు విద్యార్థి సంఘల నాయకుల సమక్షంలో సమగ్ర విచారణ జరిపి ఇన్చార్జి ప్రిన్సిపల్ అరుణను కేర్ టేకర్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్, నవీన్ భరత్ కుమార్ రెడ్డి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన మదనాపూర్ నూతన ఎస్సై జగదీశ్వర్

**- విధుల్లో నిర్లక్ష్యనికి తావు లేకుండా కట్టుదిట్టంగా పనిచేయాలి**

**- శాంతి భద్రతలే లక్ష్యంగా విధులు నిర్వహించాలి. ఎస్పీ సునీత రెడ్డి**



**మదనాపురం సూర్య:** మదనాపూర్ నూతన ఎస్సై డి. జగదీశ్వర్ బుధవారం జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం ఉండరాదు. శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తతతో, చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి. ప్రజల విశ్వాసమే పోలీస్ వ్యవస్థకు అసలైన బలం" అని హితవు పలికారు. నూతన ఎస్సై డి. జగదీశ్వర్ గతంలో నాగర్‌కర్నూల్ జిల్లా కొడేర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించి, బదిలీపై మదనాపూర్‌కు వచ్చారు. ఇప్పటివరకు మదనాపూర్‌లో ఎస్సైగా పనిచేసిన శేఖర్ రెడ్డి వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా డి. జగదీశ్వర్ మాట్లాడుతూ.. మదనాపూర్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యవసరం. చట్ట పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు సాగుతాను అని తెలిపారు.

## వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు. - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలపై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రోజురోజుకు పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వలన రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలు, భద్రత దృష్ట్యా ఈ స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ఆటోలు, ట్రాక్టర్లు, టెంపోలు, లారీలు, ప్రైవేట్ బస్సులు, స్కూల్ వాహనాలు తదితర అన్ని రకాల ప్రజా మరియు ప్రైవేట్ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలను తక్షణమే సీజ్ చేయడంతో పాటు, చట్ట ప్రకారం జరిమానాలు విధించి, సంబంధిత వాహనాయజమానులు పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తామని అలాగే మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అధికారులకు అప్పగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇకనుండి ఈ విధమైన తనిఖీలు నిరంతర కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వలన వాహనాలపై నియంత్రణ కోల్పోయి ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో పాటు, అమాయక ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రయాణించే వాహనాల విషయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. **వాహనదారులకు జిల్లా ఎస్పీ సూచనలు :** వాహనదారులు తప్పనిసరిగా అనుమతించిన ప్రయాణికుల పరిమితిని కచ్చితంగా పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ వంటి పత్రాలను చెల్లుబాటు అయ్యే విధంగా ఉంచుకోవాలన్నారు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలనిప్రజా రవాణా వాహనాల్లో ప్రయాణించే వారు కూడా భద్రతా విషయాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదు, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు, తప్పకుండా హెల్మెట్ సీట్ బెల్ట్.ఉపయోగించాలన్నారు ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

## వీబీ జీ రామ్ జీ పథకం పై కాంగ్రెస్ దుష్ప్రచారం దురదృష్టకారం

**- బీజేపీ జిల్లా నాయకులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప**



**కృష్ణ సూర్య న్యూస్ :** వీబీ జీ రామ్ జీ పథకం పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేయడం దురదృష్టకారం అని బీజేపీ జిల్లా నాయకులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలో ప్రవేశ పెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవినీతి కేంద్రంగా ఉండేదని విమర్శించారు. అలాంటి పథకంలో అనేక లోపాలను సరి చేస్తూ (వీబీ జీ రామ్ జీ)వికసిత్ భరత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజివిక మిషన్ గ్రామీణ్ గా మర్చి గ్రామీణ స్థాయిలోని ఉపాధి అవకాశాలను మెరుగు పరచారన్నారు. ముఖ్యంగా 100 రోజుల నుండి 125 రోజులకు పని దినాలు కల్పించారన్నారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ బలోపేతమే లక్ష్యంగా రైతుల పొలాల్లో ,గ్రామాల అభివృద్ధికి కీ గాను నిర్వహించే పనులను 102 నుంచి 262 రకాల పనులకు పథకంలో పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వం మోదీకి దక్కుతుందన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా కూలీల బయోమెట్రిక్ విధానం తీసుకురావడం, ఈ కేవైసీ ద్వారా పారదర్శకంగా ఈ పథకాన్ని కొనసాగించడం జరిగిందన్నారు. దీనిలో ఉన్న అనేక లోపాలను సరి చేస్తూ ఈ పథకాన్ని క్షత్ర స్థాయిలో పారదర్శకంగా అమలు చేసే లక్ష్యంతో బీజేపీ సర్కార్ ఈజీఎస్ ను (వీబీ జీ రామ్ జీ) గా తీసుకు రావడమే కాక పార్లమెంట్ లో ఆమోదించారన్నారు. ఏప్రిల్ 1వ తేదీ 2026 నుండి ఇది అమలాయితుందని పేర్కొన్నారు. ఇంత మంచి పథకాన్ని విమర్శించే కాంగ్రెస్ నాయకులు క్షత్ర స్థాయిలో అబసు పాలు కావడం తప్ప సాధించేది ఏమి లేదన్నారు. మోదీ సర్కార్ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు ,ప్రధాన కార్యదర్శులు దండు రాఘవేంద్ర, సచిన్ బాట్ సీనియర్ నాయకులు డీకే కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై సిపిఎం సర్వే



**పాలమూరు సూర్య న్యూస్:** పాత పాలమూరు వార్డు సమస్యలపై బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. వార్డులోని ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ పాత పాలమూరు పేదలు నివాసం ఉండే ప్రాంతాల్లోకి మురుగు నీరు పేరుకు పోవడం వల్ల దోమలు, ఈగలు, పందుల సహవాసం చేస్తున్నాయని, ప్రజలు తీవ్రవస్తులు పడుతున్నారని, మున్సిపల్ అధికారులు తక్షణమే మురుగునీటిని తొలగించాలని, కాలువలు ఏర్పాటు చేయాలని, రోగాల బారి నుండి ప్రజల్ని కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ నాయకులు ఆది విష్ణువర్ధన్, చిన్నయ్య, మన్యం, నాగయ్య,లక్ష్మమ్మ,సాయమ్మ,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మైసమ్మ జాతర హుండీ లెక్కింపు



**నవాబుపేట్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలు(జాతర)ఈ నెల2వ,తేదీ నుండి 6వ,తేదీ వరకు ఘనంగా జరిగాయి,బుధవారం అమ్మవారి జాతర హుండీ ఆలయ అధికారులు,పాలకమండలి సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో లెక్కించగా రూ.1,11,489 నగదు రూపంలో,మిశ్రమ బంగారం సుమారు 000-005-690గ్రా. రాగ, మిశ్రమ వెండి సుమారు 000-907 గ్రాములు కానుకలుగా వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ బాలయ్య,ఆలయ ఈవో నరసింహులు,ఉప సర్పంచ్ అంబేద్కర్, ఆలయ పాలకమండలి సభ్యులు,ఆలయ మాజీ చైర్మన్లు గోపాల్, వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు మైనుద్దీన్,పాశం నరేందర్,గోపాల్ యాదవ్, వీరాంజనేయులు, బక్క బాలయ్య,బొప్పటి నరేందర్, మాధవులు, వేనాచారి, సుభాన్ చారి, ఆలయ సిబ్బంది గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో తండ్రి కళ్ల ముందే కబళించిన మృత్యువు.

**- ట్రాక్టర్ టైరు కింద నలిగిన మూడేళ్ల పసికందు.**
**- వ్యవసాయ పనుల వేళ విషాదం**
**- ట్రాక్టర్ ప్రమాదంలో ముష్టిపల్లిలో బాలుడు మృతి.**
**- ఒక్క క్షణం నిర్లక్ష్యం పొలంలో ట్రాక్టర్ టైరు కింద పడి బాలుడు బలి.**
**- తండ్రి చేతుల్లోనే ప్రాణం విడిచిన కుమారుడు.**
**- ముష్టిపల్లి గ్రామంలో హృదయ విదారక ఘటన.**
**- పొలంలో పనులు ఇంట్లో శోకాలు.**
**- ట్రాక్టర్ ప్రమాదం మింగేసిన మూడేళ్ల బాల్య.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో బుధవారం గుండె కలిచివేసే విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దుడ్డు శంకరయ్య కుమారుడు దుడ్డు మల్లేష్ తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌కు రోటావేటర్‌ను అమర్చే పనిలో నిమగ్నమై ఉండగా, అదే సమయంలో అక్కడే ఆడుకుంటున్న ఆయన మూడేళ్ల ఏకైక కుమారుడు మిట్టు అనుకోకుండా ట్రాక్టర్ టైరు కింద పడిపోయాడు.ఈ ప్రమాదంలో చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తండ్రి కళ్ల ముందే కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఒక్కసారిగా పొలంలో ఏడుపులు, ఆర్తనాదాలు వినిపించాయి. విషయం తెలిసిన గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబాన్ని ఓదార్చారు.ఈ ఘటనతో ముష్టిపల్లి గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. వ్యవసాయ పనుల సమయంలో చిన్నారుల విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.వ్యవసాయ పనుల సమయంలో చిన్నారులు పొలాల్లో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతటి కీలకమో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది.

## గుర్తుతెలియని వ్యక్తులు కొట్టం అంటించారని ఫిర్యాదు పై కేసు నమోదు

**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని ఎదుట్ల గ్రామానికి చెందిన నాగయ్య ఇంటిముందు ఉన్న కొట్టము గుర్తుతెలియని వ్యక్తులు అంటించడంతో ఆస్తి నష్టం జరిగిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కొట్టం అంటించడంతో దాదా పు 40 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని ఫిర్యాదుల పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో బుధవారం సాయంత్రం శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నందు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి కుమారుడు సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో జూరాల సర్పంచ్ చిన్న నరసింహ, బాల కిష్టాపురం సర్పంచ్ సత్యన్న, మేడపల్లి సర్పంచ్ , చిన్న రాయుడు, గుంటిపల్లి సర్పంచ్ లక్ష్మన్న, మొట్లంపల్లి సర్పంచ్ పూర్ణిమ భాయి దశరథ్, రామ లక్ష్మరెడ్డి, జూరాల తిరుపతయ్య గౌడ్, గాలి పంపు శ్రీనివాసులు, కురుమన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అప్పగింత ఎస్ఐ వీరబాబు



**చారకొండ, సూర్య న్యూస్:** మండలంలో చోరికి గురైన సెల్ ఫోన్లను సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నట్లు ఎస్ఐ వీరబాబు అన్నారు. మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన గండికోట పాండు, సల్వాది కొండల్, అదేవిధంగా నల్గొండ జిల్లా మల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన కుంచపు అనిల్ గత కొన్ని నెలల క్రితం వారి సెల్ ఫోన్లు చోరీకి గురయ్యాయి. బాధితులు సిఈఐఆర్ యాప్ లో దరఖాస్తు చేసుకొన్నారు. సైబర్ వారియర్ అంజనేయులు వారి సెల్ ఫోన్ నెంబర్లను ట్రెస్ చేసి రికవరీ చేశారు. బుధవారం ఎస్ఐ వీరబాబు సెల్ ఫోన్ లను బాధితులకు అందజేశారు. సైబర్ వారియర్ అంజనేయులుని ఎస్ఐ అభినందించారు.

## చైనా దారం అమ్మితే కఠిన చర్యలు: ఐజలో పోలీసుల తనిఖీలు



**ఐజ సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మార్కెట్లోకి వచ్చే ప్రమాదకరమైన చైనా దారం (నైలాన్/మాంజా) విక్రయాలపై ఐజ పోలీసులు ఉక్కుపాదం మోపారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఐజ ఎస్సై శ్రీనివాసులు పర్యవేక్షణలో మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు గాలిపటాల షాపుల్లో పోలీసులు ముమ్మర సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణానికి, పక్షులకు మరియు మనుషులకు ప్రాణసంకటంగా మారిన చైనా దారాన్ని విక్రయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. నిషేధిత దారాలను ఎవరైనా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. గాజు ముక్కల పొడితో తయారయ్యే ఈ దారం వల్ల గాలిపటాలు ఎగురవేసే పిల్లలతో పాటు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, తల్లిదండ్రులు తమ పిల్లలకు సాధారణ నూలు దారాలను మాత్రమే కొనివ్వాలని, పండుగను సురక్షతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఎక్కడైనా నిషేధిత దారం విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుళ్లు ఆకాష్, రవి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డేపల్లి నుండి రాజోలికి రహదారికీ మోక్షం ఎప్పుడు



**రాజోలి సూర్య న్యూస్ :** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రము పొలిమేర నుండీ వడ్డేపల్లి వరకు రోడ్డు గుంతలు ఏర్పడి ప్రయాణీకులు చాల ఇబ్బంది పడుతున్నారు అధికారులు మరియు నాయకులు ఎవరికీ పట్టడం లేదు గతంలో రోడ్డు విషయంలో ధర్నా చేస్తే శాంతి నగర్ నుండీ వడ్డేపల్లి వరకు వేశారు మరి మిగిలిన రోడ్డు ఎప్పుడు పూర్తవుతుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## కాంగ్రెస్ కార్పొరేటర్ కు 376 దరఖాస్తులు - డివిజన్లలో పర్యటనకు డీసీసీ టీమ్‌లు

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** కార్పొరేషన్లోని 60 డివిజన్లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేయాలనుకునే అభ్యర్థులు వ్యక్తిగత వివరాలతో కూడిన దరఖాస్తులు అందజేయాలని ఈనెల 5న పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డీసీసీ అధ్యక్షులు సూచించారు. డివిజన్లలో అభ్యర్థిగా పోటీచేయాలనుకునే ఆశావాహులు పోటాపోటీగా కార్యాలయంలో కోఆర్డినేటర్లకు దరఖాస్తులు అందజేశారు. చివరిరోజు బుధవారం సాయంత్రం వరకు 5 గంటల వరకు 60 డివిజన్లకుగాను 376 దరఖాస్తులు వచ్చాయి.

– పర్యటనలకు డీసీసీ టీమ్‌లు : కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో డివిజన్లలో పార్టీ నాయకులు పర్యటించేలా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ డీసీసీ టీమ్ లు ఏర్పాటు చేశారు. 1 నుంచి 12 డివిజన్లకు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు ఏపీ మిథున్ రెడ్డి సాయిబాబా, ఖాజా ఆజ్మత్‌అలీ, 18 నుంచి 24 డివిజన్లకు ఆనంద్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ, ఎన్ పీ వెంకటేశ్, ఫయాజ్ ఆహ్మద్, 25 నుంచి 30 డివిజన్లకు వినోద్ కుమార్, అమరేందర్ రాజు, బి. అనిత, ఆవేజ్ అహ్మద్, 37 నుంచి 48 డివిజన్లకు ఎం.సురేందర్ రెడ్డి, చంద్ర కుమార్ గౌడ్, బి.మధుసూదన్ రెడ్డి, రాములుయాదవ్, 48 నుంచి 60 డివిజన్లకు రాజేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అఖ్తర్. వసంత... ఈ డీసీసీ టీమ్ లు నేటి (గురువారం) నుంచి ఈనెల 13వ తేదీ వరకు తమకు కేటాయించిన డివిజన్లలో పర్యటించనున్నారు. బూత్ స్థాయి కమిటీలు, కార్యకర్తలతో పార్టీ పరిస్థితి, అభ్యర్థుల వివరాలపై చర్చించి ఆయా డివిజన్లకు సంబంధించిన సమ్మగ్ర నివేదికను డీసీసీకి అందజేయనున్నట్లు సమాచారం.

## బింగిదొడ్డి ఎన్నికల లెక్కింపులో అక్రమాలు: రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగిదొడ్డి గ్రామ సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్‌లో అన్యాయం జరిగిందంటూ స్వతంత్ర అభ్యర్థి యు. నరసింహులు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. గత నెలలో జరిగిన ఈ ఎన్నికలలో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. సుమారు 101 ఓట్లను లెక్కించకుండానే ఫలితాన్ని ప్రకటించి, ప్రత్యర్థి అభ్యర్థి గెలిచినట్లుగా ధ్రువీకరించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కౌంటింగ్ ముగిసిన మరుసటి రోజు రిటర్నింగ్ అధికారి ఇచ్చిన నివేదికను పరిశీలించగా, ఓట్ల సంఖ్యలో 101 తేడా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని నరసింహులు పేర్కొన్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే స్థానిక ఎంపీడీవో మరియు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో జరిగిన పొరపాట్లపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం నుండి సరైన స్పందన రాని పక్షంలో, న్యాయపోరాటం చేస్తామని, కోర్టును ఆశ్రయించి తీరుతామని ఆయన మీడియా వేదికగా స్పష్టం చేశారు.

## అంబత్రియ క్షత్ర పీఠాధిపతి స్వామివారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు. మేడి పాపన్న. రాష్ట్ర నాయకులు నేడు బుధవారం నాడు అంబాత్రేయ క్షత్రాన్ని దర్శించుకుని. క్షత్ర పీఠాధిపతి స్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ సర్పంచుల సన్మాన మహోత్సవ సభ కార్యక్రమం. ఈనెల 21వ తేదీన వేదిక శిల్పారామం నాగోల్ మెట్రో ఉప్పల్ హైదరాబాద్.లో మధ్యాహ్నం 2. 30 నిమిషాలకు జరుగు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వామివారిని ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానించువారు మేడి పాపన్న మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి అంజనేయులు. దక్షణ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు మల్లె పోగు శ్రీనివాసులు .పరమేష్. కే రాజు. వెంకట్ నర్సింలు. శ్రీకాంత్.

## ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ని శాలువ కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర కన్వీనర్ (ఎస్సి విభాగం) వడ్డేపల్లి దేవేంద్ర.



**అలంపూర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోనీ ప్రజాప్రభుత్వం అభివృద్ధి పథంలో అలంపూర్ నియోజవర్గం మూడు మున్సిపాలిటిలు వడ్డేపల్లి, అయిజ మరియు అలంపూర్ అభివృద్ధి కొరకు ఒక్కో మున్సిపాలిటీకి 15 కోట్ల చొప్పున 45 కోట్ల నిధులను ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ విడుదల చేయించారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో అభివృద్ధి పనుల కొరకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. కనుక రేపు జరగబోయే స్థానిక మున్సిపల్ ఎలక్షన్లలో అత్యధిక భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. తద్వార మున్సిపాలిటీల అభివృద్ధి కొరకు ఇంకా ఎక్కువ నిధులను తీసుకవస్తాను అని తెలియజేశారు. అలంపూర్ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకి తను అన్ని విధాలుగా తోడు ఉంటానని సంపత్ కుమార్ తెలియజేశారు.

## రోడ్డు భద్రత ఉత్సవాల్లో అవగాహన కార్యక్రమం.. ఉండవెల్లి ఎస్ఐ శేఖర్.



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు అల్లంపూర్ చౌరస్తాలోని వాహనదారులకు ఉండవెల్లి ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల మీద ప్రయాణించే ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని వారు తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవాలని వారు తెలుసుకోరారు. ఫోర్ వీలర్ వాహనదారులు నడిపేటప్పుడు కచ్చితంగా సీటు బెల్ట్ ఉపయోగించాలని మందు తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు చేయించుకుంటాయని. వాహనదారులు జాగ్రత్తగా డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి వాటిపై ప్రభుత్వం కచ్చితంగా నిబంధనలు విధించిందని వారు తెలిపారు రోడ్డు భద్రత నియమాలను పాటించి కుటుంబాలు సురక్షతంగా ఉండేందుకు నిబంధనలు పాటించాలని వారు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా విలువైన ప్రాణాన్ని కాపాడుకునేందుకు తప్పనిసరిగా పాటించాలని వారు కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**లింగాల, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రవీందర్ నేతృత్వంలోని మనం మన బాధ్యత ఆధ్వర్యంలో సభ్యులు మృతుడి కుటుంబానికి మృతుడు చిరుత బాలస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఉదారత చాటుకున్నారు. బుధవారం అప్పాయిపల్లి గ్రామంలో మృతి చెందిన చిరుత బాలస్వామి పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చుతూ రమావత్ కిరణ్ చేతుల మీదగా 25 కిలోల బియ్యం, 5వేల రూపాయలు అందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు సునీత శ్రీను,సూరి లక్ష్మపార్వతి, యాదగిరి సలేశ్వరం ముదిరాజ్, పద్మ నరేష్, గోష్క నరేష్ లతో పాటు సురేందర్ రావు, రాంచందర్ సైదులు,_ శేకర్ ప్రసాద్, నవీన్, పర్వతాలు,వెంకటయ్య, శ్రీను శారద, రాముడు, సుధాకర్,కోరుపాల మహేష్,బతికె బాలరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.



**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై విద్యార్థులకు హవగణ కార్యక్రమము ఏర్పాటు చేశారు. బుధవారం నాడు ఏటీఆర్ స్కూల్లో మోటార్ వెహికల్ ఇన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపల్ అంజిరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు రోడ్లపై వెళ్లేటప్పుడు టూ వీలర్ పె వెళ్లేవారు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి. ఫోర్ వీలర్ లో వెళ్లేవారు సీటు బెల్టు పెట్టుకోకుండా వాహనం నడపరాదన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా సమాజానికి మన వంతు భద్రత అవగాహన కల్పించాలన్నారు. ఏటిఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## భూంపురం హైస్కూల్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం భూంపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద 163వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఐజ మండల బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ మేధావుల్లో ఒకరైన స్వామి వివేకానంద భారతీయ హిందూ ధర్మాన్ని, సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన గొప్ప వేదాంతవేత్త అని కొనియాడారు. 1893లో చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో భారతీయత గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంటుందని నమ్మిన వివేకానందుడు, యువకులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఆకాంక్షించారని గోపాలకృష్ణ తెలిపారు. 'లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి' అన్న ఆయన నినాదం నేటికీ కోట్లాది మంది యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కేవలం ఆధ్యాత్మికతే కాకుండా సైన్స్ మరియు పారిశ్రామికీకరణను సైతం ఆయన ప్రోత్సహించారని గుర్తుచేశారు. విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడిచి ఉన్నత లక్ష్యలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటాపురం మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు తూముకుంట అంజి, భూంపురం వీరాంజనేయులు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. భీమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు రఫీ, రవిప్రకాష్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, భాస్కర్, ఉమాదేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు, బాలింతలకు వరం '102 అమ్మఒడి' సేవలు



**ఐజ సూర్య న్యూస్ :** తల్లి బిడ్డల క్షమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన '102 అమ్మఒడి' వాహనాలు ఐజ మండలంలో గర్భిణీలు, బాలింతలకు కొండంత అండగా నిలుస్తున్నాయి. గర్భధారణ నాటి నుండి డెలివరీ అయ్యే వరకు, ఆపై పసిబిడ్డ సంరక్షణలోనూ ఈ అంబులెన్స్ సేవలు వెలకట్టలేని భరోసానందిస్తున్నాయి. ప్రస్తుతం ఐజ మండలంలో రెండు అమ్మఒడి అంబులెన్సులు నిరంతరాయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ కీలక పాత్ర పోషిస్తున్నాయి. గర్భిణీ స్త్రీలకు అవసరమైన స్కానింగ్, రక్త పరీక్షలు, టీకాలు మరియు ఇతర యాంటీనేటల్ చెకప్ అవసరాల కోసం ఈ అంబులెన్స్ నేరుగా వారి ఇంటి వద్దకే చేరుకుంటుంది. అక్కడి నుండి సమీప ఆరోగ్య కేంద్రాలకు తీస్కుళ్లి, పరీక్షలు పూర్తయిన తర్వాత తిరిగి సురక్షతంగా ఇంటికి చేరుస్తోంది. ప్రసవం అనంతరం తల్లిని, పసిబిడ్డను ఆసుపత్రి నుండి ఉచితంగా ఇంటికి తరలించడమే కాకుండా, శిశువులకు వేయించాల్సిన సాధారణ టీకాల కోసం కూడా ఇంటి నుండి ఆరోగ్య కేంద్రాలకు తీస్కుళ్లే బాధ్యతను ఈ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సేవలపై గద్వాల జిల్లా 102 మేనేజర్ డి. రత్నమయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తల్లి–శిశు భద్రత కోసం తమ బృందం నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు. క్షత్రస్థాయిలో గర్భిణీలు ఎదుర్కొంటున్న రవాణా కష్టాలను తొలగించి, మాతాశిశు మరణాల రేటును తగ్గించడంలో 102 సేవలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మండలంలోని లబ్ధిదారులందరూ ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానది



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో ఈరోజు రైతు వేదికలో చేనేత కార్మికులకు కేంద్రం నిధులతో వచ్చేటువంటి పరికరాలు పంపిణీ చేయడం జరిగింది సెంట్రల్ గవర్నమెంట్ నిధులతో వచ్చిన చేనేత కార్మికుల పనిముట్లను రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులకు మాత్రమే పిలవడం జరిగింది కానీ ఇది భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చినటువంటి స్కీంను కనీసం భారతీయ జనతా పార్టీ నాయకులకు చెప్పకపోవడం గమనార్హం దీనికి సంబంధించి హ్యాండ్లూమ్ వివర్స్ ఏడి గోవిందయ్య ఒక కాంగ్రెస్ కార్యకర్తలా టిఆర్ఎస్ కార్యకర్తలా ప్రవర్తించడం గమనించదగా విషయం కేంద్ర ప్రభుత్వం అర్హులైన వాళ్లకి పరికరాలు ఇవ్వమంటే ఈ ఏడి గారు డిప్పు సిస్టమ్ అంటూ కొందరి నాయకులతో డబ్బులకు కక్కుర్తి పడి అర్హులు అయినా చేనేత అన్నలకు ఇవ్వకుండా ప్రలోబాలకి లొంగి ఇందులో చాలామంది వేరే ప్రాంతానికి చెందిన వారు ఉండగా కొంతమంది అనర్హులైన వారు కూడా ఇందులో ఉన్నారు కావున ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ గారు సమగ్ర నివేదిక తీసుకుని రాజోలి గ్రామ నేతనులకు తగిన న్యాయం చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ రాజోలి మండల అధ్యక్షుడు కే శశి కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు సంఘాల సంజీవరెడ్డి ఆరోపించారు.

## విద్యార్థి దశనుండే సమాజసేవలో భాగస్వాములవ్వాలి-వీసీ శ్రీనివాస్

### - ఎన్ ఎస్ ఎస్ క్యాంపు కు అపూర్వ స్పందన



**మహబూబ్ నగర్ పీయూ సూర్య న్యూస్ :** హన్వాడ మండలం వేపూర్ ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరానికి బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ,ఎన్ఎస్ఎస్ సేవకులు సమాజంలో ఎన్నో సమస్యలకు గ్రామాన్ని దత్తత తీసుకొని విజేతవ పాటు సేవనే పరమావధిగా చేస్తున్న ఎంఎస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు .పాలమూరు విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్_ ప్రవీణ విచ్చేసి విద్యార్థులను చైతన్యపరిచారు .ఎం వీ ఎస్ ఎంఎస్సీ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ రవీందర్ రావ్,కృష్ణమూర్తి మరియు కళాశాల అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటీర్స్ రాఘవ రాజు ,ప్రోగ్రాం ఆఫీసర్లు రియల్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్ సుభాషిని ,యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి స్వరూప ,రేపూరు ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు మదన్మోహన్ ,గోపాల్ నాయక్ ,వేపూరు ప్రథమ పౌరులు సర్పంచ్ చెన్నయ్య ,ఉప సర్పంచ్ రాము ,వార్డ్ మెంబర్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .హన్వాడ మండలం వేపూర్ గ్రామ పంచాయతి లో ఎన్ ఎస్ ఎస్ మెడికల్ క్యాంప్ ను సందర్శించిన పాలమూరు విశ్వవిద్యాలయ వీసీ శ్రీనివాస్ ,పరీక్షల నియంత్రణ_.ప్రవీణ హాజరు అయ్యారు.

## వడన్న చెరువులో అంకిల్ల ముదిరాజులు చేపలు పట్టుకోవచ్చు

### - కోర్టు జడ్జిమెంట్ తీర్పు రావడంతో హర్షం



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామ పంచాయతీలోని ముదిరాజులు వడన్న చెరువులో చేపలు పట్టుకొని జీవనం కొనసాగించవచ్చని బుధవారం హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని అంకిళ్ల సర్పంచ్ సంపత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముదిరాజు కులస్తులు మాట్లాడుతూ,అంకిళ్ళ గ్రామంలోని గల వడెన్న చెరువ్వు లో అంకిళ్ళ గ్రామ ముదిరాజ్ బిడ్డలు చేపలు పెంచి పోషించి పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని వారు తెలియజేశారు. ఆ చెరువులో ముంపునకు గురైన భూనిర్వసితులు 2022లో మహబూబ్నగర్ జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార శాఖ ఏడి వడెన్న చెరు వులో సంగనోనిపల్లి గ్రామ భూనిర్వసితులు చేపలు పెంచి పోషించి వేటాడే హక్కు మాకు కలదని అంకిళ్ళ గ్రామా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని రద్దు చేసి ఉత్తర్వులు జారీ చేయగలరని ఫిర్యాదు చెయ్యడం జరిగిందని గుర్తు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై అంకిళ్ళ గ్రామ ముదిరాజ్ బిడ్డలు హైకోర్టులోని పిటీషన్ దాఖలు చేశావని తెలిపారు. పిటీషన్ పై విచారణ చేపట్టిన న్యాయస్థానం కేసు పూర్వాపరాలు పరిశీలించి అంకిళ్ళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి వడెన్న చెరువ్వులో చేపలు పెంచి పోషించి వేటాడే పూర్తి హక్కు కలదని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు సంచలన తీర్పు ప్రకటించడంతో న్యాయవాది డీఎల్ పాండు చేతుల మీదుగా జడ్జిమెంట్ పత్రాన్ని అందుకున్నామని తెలియజేశారు. జడ్జిమెంట్ కాపీ అంఇల ముదిరాజులకు అనుకూలంగా రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కృష్ణయ్య ,గోవిందు, గోపి, పెంటన్న ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని పూజను సన్మానించిన ఎంఈఓ పి మురళీకృష్ణ



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** జిల్లాస్థాయిలో తెలంగాణ మ్యాస్ ఫోరం వారు నిర్వహించిన టాలెంట్ టెస్టులో చిన్నచింతకుంట మండలంలోని వడ్డేమాన్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని పూజ ప్రథమ స్థానం సాధించారు విద్యార్థినికి మండల విద్యాశాఖ నుంచి 10వ తరగతి విద్యార్థులను సమావేశం ఏర్పాటు చేసి మండల విద్యాధికారి పి మురళీకృష్ణ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గణితం మెలుకువలు విద్యా ప్రాముఖ్యతను తెలియ చేశారు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అవరోదించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి గణిత ఉపాధ్యాయులు నాగరాజు అన్నపూర్ణ ఇతర ఉపాధ్యాయులు నరేందర్ హేమలత ప్రతాప్ రెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పియు లో ప్లేస్ మెంట్ డ్రైవ్



**మహబూబ్‌నగర్ పియూ సూర్య న్యూస్ :** కే 12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హైదరాబాద్ మరియు మహబూబ్‌నగర్ బ్రాంచ్ కోసం పి ఆర్ ఓ మరియు పి ఆర్ ఎం ఖాళీల భర్తీకి క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఈ రోజు ఉదయం గం లకు పాలమూరు విశ్వవిద్యాలయం పిజి కాలేజ్ సెమినార్ హాల్ లో నిర్వహిస్తారని పియూ ప్లేస్ మెంట్ అధికారి డా అర్జున్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏం బి ఎ,మరియు ఎం సి ఎ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు (ప్రొబేషన్ వ్యవధి చెల్లింపు రూ 18000ం ప్రోత్సాహకాలు) రెజ్యూమ్‌తో హాజరవ్వాలని తెలిపారు. 2024 మరియు 2025 బ్యాచ్ ఎం బి ఎ ,ఎం సి ఎ పూర్తి చేసిన డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి ,ప్రిన్సిపాల్ పిజి కళాశాల ప్రొ డాక్టర్ గాలెన్న మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ సమక్షంలో ప్రెస్ మీట్‌లో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9849445877 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి.
## - అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్.



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా పరిపాలన కార్యాలయంలో జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తో కలిసి పీఆర్టీయూ తెలంగాణ నూతన సంవత్సర కాలమానిని మరియు డైరీ ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని విద్యార్థులకు అదనపు తరగతులను నిర్వహించి వారి యొక్క సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి సింగ్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ఎంఈఓలు లక్ష్మణ్ సింగ్ గోపాల్ నాయక్ కృష్ణయ్య రాజు నాయక్ సుధాకర్ జనార్ధన్ మంజుల దేవి మురళీకృష్ణ బలరాం మంజులత, ఉషారాణి, సరస్వతి పి పి ఆర్ టి యు తెలంగాణ నాయకులు అన్నపూర్ణ, మౌలానా శ్రీధర్ శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చేప పిల్లలను రంగసముద్రంలో వదిలిన
### మాజీ సింగిల్ విండో చైర్మన్ హనుమంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామ మత్స్య సహకార సంఘానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లలను బుధవారం స్థానిక రంగసముద్రంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీ జంబుల హనుమంత్ రెడ్డి వాదిలారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార అంబటిపల్లి గ్రామ సంఘం అధ్యక్షులు సంగనమోని చిన్న లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు దేశమోని పర్వతాలు, దేశమోని గోవింద్, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, సిద్దాపురం రాజేష్, గడ్డి గోపుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకోలులో ఉట్టిపడిన హిందూ పండుగ సంప్రదాయాలు.

**- పిల్లల చిరునవ్వుల్లో పండుగ ఆనందం.రంగురంగుల ముగ్గులు ఎగసిన పతంగులు.**

**- కల్వకోలులో హిందూ సంప్రదాయాలకు జీవం.**

**- వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు అభినందించిన గ్రామస్తులు.**





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** పతంగుల పోటీలతో కళకళలాడిన కల్వకోలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వాసవి క్లబ్ ఆధ్వర్యంలోముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కల్వకోలు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రాంగణం మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులతో, విద్యార్థుల ఉత్సాహంతో పండుగ కళను సంతరించుకుంది. ముగ్గుల పోటీల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజేతలకు ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులు అందజేయగా, పాల్గొన్న ప్రతి విద్యార్థినికి కన్సొలేషన్ బహుమతులు అందించారు. అలాగే పతంగుల పోటీల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్, ఫోర్త్ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హిందూ సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను పెద్దలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూప మేడం, ఉపాధ్యాయ బృందం, వాసవి క్లబ్ అధ్యక్షులు సోమిశెట్టి ప్రేమ్ కుమార్, వనిత క్లబ్ అధ్యక్షురాలు సోమిశెట్టి శ్రీలత, జిల్లా వాసవి క్లబ్ జాయింట్ సెక్రటరీ పి. మల్లేష్, వాసవి సభ్యులు పి. మణెమ్మ, ఎస్. భార్గవి, ఎన్. శ్రీదేవి, పద్మ, సువర్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పండుగల పట్ల అవగాహన, హిందూ మత సంప్రదాయాలపై గౌరవం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## పరిశుభ్రతపై దృష్టి పెట్టిన సర్పంచ్ రాజేంద్రప్రసాద్...



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** గ్రామంలో అపరిశుభ్రతను తీసివేసి పరిశుభ్రత కోసం జెసిబి సహాయంతో మురికి కాలనీ తొలగించే పనిలో సర్పంచ్ రాజేంద్రప్రసాద్ బుధవారం ప్రత్యేకంగా మురికి కాలువలు తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. చాలాకాలంగా మురిగి కాలువలు ఉన్న డ్రైనేజీలను కాలువలను పరిశీలించి తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మానవపాడు మండల కేంద్రంలో అధికారుల పాలనలో అపరిశుభ్రంగా మారి ఈగలు దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాల పాలవుతే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. స్వచ్ఛ గ్రామం లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు వారు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యం వంతంగా ఉండేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఎస్సీ కాలనీలో దుర్భరంగా మారిందని పందులు స్వారీ వల్ల అపరిశుభ్రంగా మారి ఆ కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోనట్లు వారు తెలిపారు. సర్పంచ్ పనితీరుపై గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## చేతిపంపు బోరుకు మరమ్మతులు - సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి





**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల దగ్గర ఉన్న చేతి పంపు గత కొద్ది రోజులుగా బోరింగ్ చేతి పంపు విరిగిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని కాలనీవాసులు పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో స్పందించి నూతన గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు. బుధవారం సర్పంచ్ శైలజ,శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ కార్మికుల సాయంతో చేతిపంపు బోరు మరమ్మతులు చేయించారు. గ్రామంలో గత కొన్ని నెలల నుండి వీధి లైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని పంచాయతి కార్యదర్శి బసిరెడ్డి తెలిపారు. సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి సొంత ఖర్చులతో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ పెద్దల అందరు సహకారంతో ప్రతి వార్డు, వార్డులకు వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో రానున్న కాలంలో కూడా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# సిరసనగండ్ల లో నూతన సర్పంచ్ మొదటి గ్రామ సభ

**- సర్పంచ్ కామెళ్ళ రామస్వామి**



**చారకొండ, సూర్య న్యూస్:** చారకొండ మండలం సిరసనగండ్ల గ్రామంలో నూతన సర్పంచ్ పాలకవర్గం మొదటి గ్రామ సభ సర్పంచ్ కామెళ్ళ రామస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. గ్రామసభ పచ్చదనం పరిశుభ్రత, తాగునీటిసరఫరా,విద్యుత్,న్ఆర్ఈజీఎస్,బ్లాక్ గ్రానైట్ తవ్వకాలపై పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ రామస్వామి,ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత లక్ష్యంగా గ్రామంలో ముందుకు సాగాలని పచ్చదనం పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని,త్రాగునీరుకు గ్రామంలో ఇబ్బంది లేకుండా అన్ని వార్డులకు నిత్యము మిషన్ భగీరథ ద్వారా నీరు అందే విధంగా, అదేవిధంగా ఎన్ఆర్ఐజీఎస్ పనులు ప్రతి ఒక్కరు చేసే విధంగా చూస్తామని,బ్లాక్ గ్రానైట్ త్రవ్వకాలపై గ్రామ ప్రజల ద్వారా నిర్ణయం తీసుకుంటామని వారు అన్నారు. గ్రామ కూడలిలలో ఐమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయడానికి పై అంశాలపై గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఉండాలని అన్నారు. సహకారంతోని నూతన పాలకవర్గం ముందుకు సాగుతుందని అన్నారు. అయోధ్య నగర్ (గుట్ట) లో ఉన్న 10వ వార్డు సమస్యలు వార్డ్ మెంబర్ పసుల అనూష శ్రీనివాస్ గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు. అయోధ్య నగర్ లో స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి పరిసరాలలో ఉన్న చెత్తాచెదారం వేయడానికి చెత్త బండి రావడం లేదని,విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని సర్పంచిని కోరారు. సర్పంచ్ స్పందిస్తూ సమస్యను పరిష్కరించే విధంగా పనిచేస్తానని వారికి హామీ ఇవ్వడం ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మ, జిపిఓ రాజు, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఎల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ వార్డు సభ్యులు, రాజు నరేష్, అలివేలు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, విష్ణు, గురువయ్య, అనూష శ్రీను, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ చెన్నయ్య, వివో ఏలు జయమ్మ, చంద్రకళ, రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పీఎం శ్రీ జిల్లాస్థాయి పాఠశాలల క్రీడలు



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** 800 మంది క్రీడాకారులు రావడం మూడు విభాగాలలో బాలికలు మరియు బాలురు విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్రస్థాయి క్రీడలకు పంపించడం జరుగుతుందని జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ డా ఆర్ శారదా బాయి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అతిథులుగా ఎస్జిఎఫ్ కార్యదర్శి డాక్టర్ ఆర్ శారదాబాయి,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బుధవారం నిర్వహించిన క్రీడల విభాగాలు బాలికల విభాగంలో ఖో ఖో మొదట స్థానం బాలానగర్ రెండవ స్థానం సీసీ కుంట అథ్లెటిక్స్ బాలికల విభాగంలో ఫస్ట్ ప్లేస్ అనూష జడ్పీహెచ్ఎస్ బాదేపల్లి, సెకండ్ ప్లేస్ హేమలత టి జి ఆర్ ఎస్ బాలనగర్, షాట్ పట్ బాలికల విభాగంలో ఫస్ట్ ప్లేస్ రమ్య టి ఆర్ ఐ ఈ ఎస్ బాలానగర్, సెకండ్ ప్లేస్ కే శ్రీ వల్లిక కేజీబీవీ సీసీ కుంట, లాంగ్ జంప్ బాలికల విభాగంలో ఫస్ట్ ప్లేస్ జి కావేరి కేజీబీవీ భూత్పూర్, సెకండ్ ప్లేస్ అక్షయ జెడ్పిహెచ్ఎస్ నవాపేట్, బాలురో భాగంలో ఖో ఖో లో ఫస్ట్ ప్లేస్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ బాదేపల్లి, సెకండ్ ప్లేస్ జడ్.పి.హెచ్.ఎస్ నవాపేట్, ఫుట్బాల్ విభాగంలో ఫస్ట్ జెడ్ పి హెచ్ ఎస్ రాజాపూర్ సెకండ్ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ బాదేపల్లి, 100 మీటర్స్ రన్ బాయ్స్ ఫస్ట్ పాల్ జెడ్ పి హెచ్ ఎస్ బాదేపల్లి, సెకండ్ కే శ్రీనాథ్ జెడ్ పి హెచ్ ఎస్ నవాపేట్, షార్ట్ పట్ ఫస్ట్ గణేష్ జడ్పీహెచ్ఎస్ గార్లపాడు, సెకండ్ శ్రీకాంత్ జెడ్ పి హెచ్ ఎస్ కవరం పేట్, లాంగ్ జంప్ ఫస్ట్ సందీప్ జడ్పిహెచ్ఎస్ అడ్డాకల్, సెకండ్ రితీష్ జడ్పిహెచ్ఎస్ గౌరమ్మపేట్ విజేతలుగా నిలిచారని తెలిపారు.

## ఈవీఎం గోదాము తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెలా నిర్వహిస్తున్న ఈవీఎం గోదాము తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎంలు, వాటి భద్రతకు ఏర్పాటు చేసిన పటిష్టమైన ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అలారం వ్యవస్థ, లాక్స్, సీల్స్ తదితర సాంకేతిక అంశాలను సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని పేర్కొన్న జిల్లా కలెక్టర్, గోదాము పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీలు నిర్వహించాలని, ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గోదాములో ప్రవేశానికి సంబంధించి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, రిజిస్టర్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ రవికుమార్ సిబ్బంది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే సాధారణ ప్రజావాణికి రాలేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతినెల మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె వృద్ధులు, దివ్యాంగుల నుండి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఇందులో తనకు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని ఒక దివ్యాంగుడు కోరగా, తనకు ఇల్లు లేదని ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని ఒక వృద్ధుడు కోరాడు. వికలాంగులకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని వికలాంగుల సంఘం విజ్ఞప్తి చేసింది. అంతకు ముందు జిల్లా సంక్షమ శాఖ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, ఆర్టీసీ అధికారి వహీద్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## 15 కోట్లతో మక్తల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

### - ఈనెల 9న మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభం



**మక్తల్ సూర్య న్యూస్ :** మున్సిపాలిటీలోని పలు వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు కోసం ఈనెల 9న మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని, ఈ సందర్భంగా ఆయా వార్డులలో మున్సిపల్ అధికారులు పరిశీలించి ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో సిసి రోడ్లు ,డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతుండగా, మరో 15కోట్ల నిధులతో కనివిని ఎరుగని రీతిలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు మంత్రి వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ తెలిపారు. పలు వార్డులలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున హాజరై మంత్రి వాకిటి శ్రీహరికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, శాలంబిన్ ఉమర్, జగదీష్, మహి బలి, బాల్ రాజ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాధికారత పై ఐదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభం

### - కేజీబీవీల నిర్వహణలో ప్రత్యేక అధికారుల పాత్ర అత్యంత కీలకం, రాష్ట్ర జెండర్ ఈ కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్ శిరీష



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** శిక్షణతో విద్యార్థుల భద్రత క్రమశిక్షణ వసతి నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లాలకు చెందిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రత్యేకాధికారుల సామర్థ్యాభివృద్ధి లక్ష్యంగా జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలనా సంస్థ (నీపాఉచీ×జూూా) ఆధ్వర్యంలో 5 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను బుధవారం రాష్ట్ర బాలిక సమగ్ర అభివృద్ధి అధికారిని డాక్టర్ హెచ్. శిరీష, నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి బుధవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెండర్ ఈ కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్ శిరీష మాట్లాడుతూ సమగ్ర శిక్ష పథకం కింద పనిచేస్తున్న కేజీబీవీలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. కేజీబీవీల నిర్వహణ, విద్యా ప్రమాణాల అమలు, విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, పరిశుభ్రత, వసతి గృహాల నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేకాధికారుల నైపుణ్యాలను మరింత బలోపేతం చేయడం ఈ శిక్షణా కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యంగా డాక్టర్ హెచ్ శిరీష పేర్కొన్నారు. నేటినుండి ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ తరగతులను అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఐదు రోజులపాటు ఈ శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను కేజీబీవీలు అమలుపరిచి విద్యార్థుల అభ్యున్నతికి మరింతగా కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రత్యేక అధికారుల అనుభవాలను పంచుకోవడం, సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను తెలుసుకోవడం, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం వంటి అవకాశాలు, ఈ శిక్షణా కార్యక్రమం బాలికల విద్యా ప్రగతి మరియు సాధికారతకు దోహద పడుతుందని, కేజీబీవీల నిర్వహణలో మరింత నాణ్యత మరియు పారదర్శకతను తీసుకువస్తుందని ఆమె ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ కస్తూర్బా బాలికల విద్యాభివృద్ధి తో పాటు ఆరోగ్యం, సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా, ఆధునిక పద్ధతులను అవలంబించుకునేలా ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని నేర్చుకున్న ప్రతి అంశాలను కేజీబీవీలు అమలు చేసి కేజీబీవీల అభివృద్ధికి మరింతగా దోహదపడేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ జెండర్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి, వనపర్తి జిసిడిఓ శుభలక్ష్మి, నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు సూర్య చైతన్య, సూర్యాపేట జిసిడిఓ పూల్లమ్మ, సిద్దిపేట జిసిడిఓ నర్మద, పద్మా, సూర్య కల, సీఎంఓ బరపటి వెంకటయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెండు జిల్లాల కస్తూరిబా బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు తదితరులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

## ఎన్.హెచ్-44 బాలానగర్ ఫ్లైఓవర్ పనులు పరిశీలించిన ఎస్పీ డి జానకి

### - ముందస్తు ట్రాఫిక్ చర్యలు



**పాలమూరు సూర్య న్యూస్:** సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల నుండి సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికుల రాకపోకలు దృష్ట్యా ఎస్పీడీ జానకి బుధవారం ఎన్ హెచ్-44 బాలనగర్ ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న కారణంగా ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత నేషనల్ హైవే అథరిటీ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. రాజాపూర్ గ్రామం లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా పనులను వేగవంతం చేయాలని, అవసరమైన చోట్ల స్పష్టమైన దిశా సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండగ రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీస్ శాఖ సమన్వయంతో అవసరమైన ట్రాఫిక్ నిర్వహణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, జాతీయ రహదారి అధికారులు, ఫ్లైఓవర్ కాంట్రాక్టర్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, రాజాపూర్ ఎస్సై శివానందం, బాలానగర్ గ్రామస్తులు పాల్గొన్నారు. అనధికార ఆటోలపై స్పెషల్ డ్రైవ్ : ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసుల విస్తృత తనిఖీలు ఉ జనవరి 31 వరకు కొనసాగుతుందని, అనధికార ఆటోలపై స్పెషల్ డ్రైవ్ ఉ ఫిబ్రవరి 1 నుండి చేపట్టనున్నట్లు ట్రాఫిక్ సీఐ ఎం.భగవంత్ రెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో ఆటోలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నంబర్లు లేని ఆటోలపై నంబర్లు వేయించామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, తప్పనిసరి పత్రాలు లేని ఆటోలను సీజ్ చేసునట్టు తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి పట్టణంలో మళ్లీ ఆటోలపై కఠిన తనిఖీలు నిర్వహించబడతాయని, నిబంధనలు పాటించని ఆటోలపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ సీజ్





**కృష్ణ సూర్యన్యూస్:** మండలంలోని గురజాల గ్రామం శివారులో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ఇసుక డంపులను నిల్వ ఉంచడంతో బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్ ఆ డంపులను సీజ్ చేశారు. అంతకు ముందు అక్రమ ఇసుక డంపుల గురించి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తహశీల్దార్‌కు సంప్రదించగా హుటా హుటిన ఘటన స్థలాన్ని చేరుకుని ఆ అక్రమ ఇసుక డంపులను తహశీల్దార్ సీజ్ చేశారు. అదేవిధంగా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపుల స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు ఈ అక్రమ డంపులు నిల్వ ఉండగా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. అయిన తాసిల్దార్‌కు చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించిన సహించేది లేదని హెచ్చరించారు. సీజ్ చేసిన ఇసుకను వెంటనే వేలం వేసి ప్రభుత్వ పనులకు ఉపయోగించుకోవాలని రెవెన్యూ అధికారులకు మాజీ ఎమ్మెల్యే ఆదేశించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757